తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 26 -05-2025 పేజీ :-18




## నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం
## మండలంలో వరి,పత్తి,సాగుకే రైతుల మొగ్గు
### ఎరువులు,విత్తనాలు సిద్ధం

**గద్వాల మే 25(ప్రజాజ్యోతి):** తొలకరి పలకరించింది.పుడమిని పులకరించింది.కర్షకులు హలంతో పొలాల్లో సందడి చేస్తున్నారు.యంత్రాల సాగుల్లో పల్లె పాటల రాగం వినిపిస్తుంది.తొలకరి పలకరించడంతో పల్లెల్లో వ్యవసాయ జాతర ప్రారంభమైంది.దీంతో పల్లె ప్రాంతాల్లో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అన్నదాతలు తమ భూముల్లో సాగు చేసుకోవడానికి తహత హలాడుతున్నారు. కొందరు రైతులు పొలాల్లో కట్టేరుతుండగా, మరికొందరు దుక్కుని సాగు చేస్తున్నారు. మరికొంత మంది రైతులు రెండు రోజులుగా విత్తనాలు విత్తుతున్నారు. ఎటు చూసినా పల్లెల్లో ఖరీఫ్ సందడే కనిపిస్తుంది. ఉదయం ఆరు గంటలకే రైతులు సాగు బాట పడుతూ సంధ్యవేల పొద్దుకు ఇండ్లకు చేరుకుంటున్నారు.రైతులు ఎక్కువ శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు.ఓ వైపు పొలాల్లో

మిగతా 2లో

## డ్రంకెన్ డ్రైవ్‌లో 75 మందికి జైలు

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజుల వ్యవధిలో 75 మంది మందుబాబులను జైలుకు పంపినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మే 17 నుంచి 23 వరకు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 917 కేసులు నమోదయ్యాయని, ఇందులో 779 మంది ద్విచక్ర వాహనదారులే ఉన్నారని పేర్కొన్నారు. బీఏసీ కౌంట్ 200కు పైగా వచ్చిన వారిలో 38 మంది ఉన్నారని, ఇద్దరు మహిళలు మద్యం సేవించి వాహనం నడుపుతుంటే కేసు పెట్టామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రమాదాల నివారణే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పనిచేస్తున్నారని ట్రాఫిక్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 252 మందిని సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. వీరిలో 199 మంది ద్విచక్ర వాహనదారులే ఉండగా.. 10 మంది త్రి చక్ర.. 43 మంది నాలుగు చక్రాల వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో 35ఎంజీ/100ఎంఎల్ నుంచి 200ఎంజీ/100ఎంఎల్ మధ్య 228 మంది, 200ఎంజీ/100ఎంఎల్ నుంచి 300ఎంజీ/100ఎంఎల్ మధ్య 18 మంది, 301ఎంజీ/100ఎంఎల్ నుంచి 500ఎంజీ/100ఎంఎల్ మధ్య 6 మందికి బీఏసీ రేంజ్ ఉన్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.





# శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- లారీ అదుపుతప్పి రెండు పోలీస్ పెట్రోలింగ్ వాహనాలను, పోలీసులులను ఢీ
- ఒక కానిస్టేబుల్ మృతి, మరో ఇద్దరు కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు
- రెండు పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ధ్వంసం
- శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ జాతీయ రహదారి వద్ద ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా ఘటన

రాజేంద్రనగర్, మే 25 (ప్రజా జ్యోతి) జాతీయ రహదారిపై ఓ లారీ ప్రమాదానికి గురై రోడ్డుకు అడ్డంగా ఉండడంతో దానిని పోలీసులు క్లియర్ చేస్తున్నగా మరోలారి అదుపుతప్పి అతివేకంగా వచ్చి రెండు పోలీసు వాహనాలను, క్లియర్ చేస్తున్న పోలీసులను ఢీకొనడంతో ఒక కానిస్టేబుల్ మృతి చెంది, మరో ఇద్దరు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద షాపూర్ వద్ద చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామం వద్ద జాతీయ రహదారిపై ( MH 04 JU 8209) లారీకి ప్రమాదం జరిగిందని డయల్ 100 కు ఫోన్ రావడంతో లారీని తీయడానికి పెట్రోల్ మొబైల్ 1 పోలీసులు విజయ్ కుమార్, చెన్నయ్య వెళ్లారు హైవే పెట్రోల్ మొబైల్ 2 పోలీసులు యాదయ్య, డ్రైవర్ శ్రీనివాస్ ప్రమాద స్థలానికి హాజరై ప్రమాదానికి గురైన (MH 04 JU 8209) లారీని హైవే పైనుండి క్లియర్ చేయడానికి ప్రయత్నిస్తున్న గా ఒక్కసారిగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన (KA 56 6430) లారీ డ్రైవర్ లారీని అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి ట్రాఫిక్ మొబైల్ -2 (TS 09 PA 6597) మరియు పిఎస్ పెట్రో మొబైల్-1 (TS 09 PA 3610) లను అతివేగంగా ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ విజయ్ కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించగా( ట్రాఫిక్ మొబైల్- 2) కానిస్టేబుల్ యాదయ్య, డ్రైవర్ శ్రీనివాస్ ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో హాస్పటల్ తరలించడం జరిగిందన్నారు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ రమేష్ కంబల్లేను అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## చిన్న తాండ్రపాడు గ్రామంలో 30 వ చర్చి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 25:** ఐజ మండలం చిన్నతంద్రపాడు గ్రామంలో యం.బి.షాలేము సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చర్చి 30వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఎ.సంపత్ కుమార్ మరియు సంపత్ కుమార్ తనయుడు తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎస్.దీపక్ ప్రజ్ఞ సంపత్ కుమార్ స్వంత గ్రామం కావడంతో గ్రామస్థులు అందరూ ఆయనకు ఘన స్వాగతం పలికారు,ఒక చిన్న మారుమూల గ్రామం నుంచి ఎంతో ఎత్తుకు ఎదిగిన సంపత్ కుమార్ ఎస్ ఎ,సంపత్ కుమార్ గమాట్లాడుతూ,,చిన్న తాండ్రపాడు గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని. అలాగే క్రైస్తవ సమాజ స్థాపనలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ ఎస్ నాయకుడు ఆంజనేయులు గౌడ్ అర్, కిషోర్ తో భేటీ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)మే 25:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అర్ కిశోర్ కార్యాలయంలో కిషోర్ తో మర్యాదపూర్వకంగా బేటి అయిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయ గౌడ్ జిల్లాలోని పలు శుభకార్యాలకు హాజరవుతూ ఉండగా కిషోర్ ఆహ్వానం మేరకు మర్యాదపూర్వకంగా బేటి అయినా ఆంజనేయులు గౌడ్ హాజరైన అనంతరం గద్వాల జిల్లాలోని ప్రస్తుత రాజకీయాలపై జరుగుతున్న పరిణామాలపై తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఅర్ ఎస్ నాయకులు మరియు ఆంజనేయ మిత్రబృందం పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సోమనాద్రి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 25:** ఇటిక్యాల మండలం మొగల్లీ రావులచెరువు గ్రామ వాసి అబ్దుల్ బారి ఆహ్వానం మేరకు అబ్దుల్ బారి కుమార్తె నాజ్నీన్ వివాహము మహబూబ్ తో,గద్వాల్ మండల కేంద్రములో బృందావనం గార్డెన్స్ నందు వివాహ మహోత్సవ కార్యక్రమం ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు పాల్గొని నూతన వధువరులను ఆశిర్వదించ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కె.బీచుపల్లి, డి,వెంకటస్వామి గౌడ్,టి.ప్రభాకర్,ఇ. తిమ్మప్పగౌడ్,సిరాజ్ మిరాజ్, బి.ప్రతాప్, బి.మహేష్,జి. వెంకటేశ్వరులు, ఇంతియాజ్, జాకీర్ పాషా,డి. వెంకటస్వామి గౌడ్ మరియు పాల్గొన్నారు.

# పిల్లలకు సంస్కారం నేర్పాల్సింది ఇంట్లో ఉన్న పెద్దలే

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 25:** పిల్లలకు సంస్కారం నేర్పాల్సింది ఇంట్లో ఉన్న పెద్దలే అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మై విలేజ్ మాడల్ విలేజ్ ఫౌండేషన్ సౌజన్యంతో వందేమాతరం ఫౌండేషన్ శృతిలయ కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమం స్థానిక మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులను తల్లిదండ్రులను అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కనుమరుగవుతున్న మన సంస్కృతి సాంప్రదాయాలను ఈవిధంగా విద్యార్థులకు పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు మంచి ఏది. చెడు ఏది అని మనం నేర్పించకపోతే మన పిల్లలు వారి భవిష్యత్తును నష్టపోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.సెల్ ఫోన్ లకు మీ పిల్లలను దూరంగా ఉంచాలని టివి లు.సినిమాల ప్రభావంతో వారిపైన చెడు ప్రభావం పడే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మనం మన పిల్లలను కనిపెడుతూ ఉండాలి అని ఆయన చెప్పారు. మన పిల్లలను సరియైన మార్గంలో పెట్టడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అన్నారు. నిర్వాహకులు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నో విదేశీ దండయాత్ర లను తట్టుకొని మన సంస్కృతి సాంప్రదాయాలు చెక్కు చెదరకుండా అలాగే ఉన్నాయని ఆయన తెలిపారు.ప్రతినిత్యం ప్రతి ఒక్కరూ ఏదేని ఒక దిన పత్రిక చదువడం అలవాటు చేసుకోవాలి అని



సూచించారు.లక్షలు ఖర్చు చేసినా లభించనిది కేవలం దిన పత్రికలు చదవడం వల్ల పొందవచ్చు అన్ని రకాల పోటీ పరీక్షలకు అవసరమైన జనరల్ నాలెడ్జ్ తోపాటు ప్రపంచ దేశ సమాచారం తెలుసుకోవచ్చు అని చెప్పారు.జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే దిన పత్రికలను చదువాలని.ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారందరూ కూడా దిన పత్రికలను చదివిన వారే ఉంటారని చెప్పారు. తల్లిదండ్రులు తప్పకుండా పాఠశాల లో పేరెంట్స్ మీటింగ్ కు పోవాలని.మీ పిల్లల యొక్క ప్రొగ్రెస్ ను ఎప్పటికిప్పుడు తెలుసుకోవాలని ఆయన చెప్పారు. సెలవులు ఎప్పుడూ వచ్చినా పిల్లలకు సాంప్రదాయ కళలను నేర్పించాలని ఆయన చెప్పారు. అవకాశాలు ఉన్నప్పుడు మన రాష్ట్రంలో ఉన్న దర్శనీయ దేవాలయాలు.ప్రదేశాలను సందర్శించి పిల్లలకు మన సంస్కృతిని సంప్రదాయాలను వారసత్వ సంపదలను తెలియజేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి. గుండా మనోహర్. చిత్తరంజన్ దాస్ రమేష్ గురూజీ.రఘు బాలకృష్ణ పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వియం,అబ్రహం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 25:** అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామ మాజీ సర్పంచు శేషన్ గౌడ్ కుమారుడు వివాహనికి ఆహ్వాన మేరకు అలంపూర్ చేరాస్తాలో గంగాధర్ గౌడ్, స్వాతిక ల,ఏజీవీఆర్ ఫంక్షన్ హాల్లో వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే వియం, అబ్రహం,తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజి చైర్మన్ గట్టు తిమ్మప్ప పారిశ్రామిక వేత్త.తక్కశిల నిలం గౌడ్,వడ్డేపల్లి మాజి జడ్పిటిసి కాశపోగు రాజు, గట్టు మాజి ఎంపిపి విజయ్,మాజి గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ,గద్వాల మార్కెట్ మాజి చైర్మన్ శ్రీధర్ గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,ఉండవెల్లి మాజీ సర్పంచ్ రేఖావేంకటేష్ గౌడ్,శాబాద్ మాజీ సర్పంచ్ పరమేష్ గౌడ్,శనగపల్లే మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, కంచుపాడు శేఘ, కృష్ణమూర్తి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు లైసెన్స్ డ్ సర్వేయర్ లకు శిక్షణ కార్యక్రమం

**మహబూబ్ నగర్ మే 25 ( ప్రజా జ్యోతీ ప్రతినిధి :** భూ భారతి చట్టం అమలులో భాగంగా నియమించనున్న లైసెన్స్ డ్ సర్వేయర్ లకు తేదీ 26.5.2025 మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జడ్.పి. సమావేశ మందిరం లో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రారంభిస్తారని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఇప్పటికే లైసెన్స్ డ్ సర్వేయర్ లు ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలని ఆయన ఈ ప్రకటన లో పేర్కొన్నారు

## సజావుగా ముగిసిన గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష

**వనపర్తి ప్రతినిధి, మే 25 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రకటించారు. పరీక్షకు మొత్తం 97 మంది వి.ఆర్. ఒ/ వి ఆర్. ఎ లు దరఖాస్తు చేసుకోగా (90) మంది అభ్యర్థులు హాజరయ్యారు. (07)గురు గైర్హాజరయ్యారు. రెవెన్యూ గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష సరళిని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పర్యవేక్షించారు. పరీక్ష జవాబు పత్రాలను స్పెషల్ మెసెంజర్ ద్వారా ఎస్కార్ట్ తో పాటు హైదరాబాద్, జె.ఎన్.టి.యు విశ్వవిద్యాలయంకు చేరవేయాలని లైజన్ అధికారి భాను ప్రసాద్ ను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గురురాజ్, తాశీల్దార్ రమేష్ రెడ్డి, అర్.ఐ మధు, అబ్జర్వర్ సుధీర్ రెడ్డి పరీక్ష సజావుగా నిర్వహించడంలో పాల్గొన్నారు.





## డివిజన్ సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర

**శేరిలింగంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్, గోపినగర్ లలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ,పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు.పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి క్రమబద్ధంగా అమర్చుటకై సంబంధిత ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని,అవసరమైతే ఉన్నతాధి కారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్, మహేష్ చారి, వీరేందర్, జనార్దన్, చంద్రయ్య, శంకరయ్య, సైదులు, స్థానికవాసులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో యాష్కి కిష్టయ్య 35వ వర్ధంతి

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 25 (ప్రజా జ్యోతి) :** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ తండ్రి యాష్కి కిష్టయ్య 35వ వర్ధంతి కార్యక్రమం ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హయత్ నగర్ లోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధుయాష్కి తన కుటుంబ సభ్యులతో కలిసి తన తండ్రి సమాధి వద్దకు చేరుకునే తన తండ్రితో ఉన్న అనుబంధాన్ని, ఆయనతో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకొని కన్నీటిపర్యంతమయ్యారు. తాను ఎంత గొప్ప స్థాయిలో ఉన్న ఆ తండ్రికి కొడుకు నేనని, తన తండ్రి చూపిన మార్గంలో నడుస్తూ ఆయన సిద్ధాంతాలను అనుసరిస్తున్నానన్నారు. మన జీవితంలో ఎందరున్నా మనకు జన్మనిచ్చి సన్మార్గంలో నడిపించే తల్లిదండ్రుల స్థానం చాలా గొప్పది అన్నారు.



# గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల చౌరస్తాలో భారీ అక్రమ నిర్మాణం

- **చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**
- **స్థానికులు ఫిర్యాదు చేసిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు**

**శేరిలింగంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చౌరస్తాలో భారీగా అక్రమ నిర్మాణం జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.నిత్యము వేల మంది ప్రజలు తిరుగుతున్న చౌరస్తాలో ఇంతటి భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిహెచ్ఎంసిలో అవినీతి అక్రమాలు చేయడంలో సిబ్బంది అధికారులు ఒకరిని మించి ఒకరు ముందు వరుసలో వెళ్తున్నారు.వీళ్లకు ఉద్యోగం కంటే నెలకు వచ్చే అక్రమ సంపాదనే అధికమంటే అతి యోశక్తి కాదేమో? ప్రభుత్వ నిబంధనలను బేకదరు చేస్తూ అనుమతులకు మించి అడ్డగోలుగా భవనాలు వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరుపై పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. స్టేట్ బ్యాక్ నిబంధనలు పార్కింగ్ స్థలాలు నిర్మాణం ఎత్తు పరిమితులు వంటివి పట్టించుకోకుండా తమ ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారు.ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా ఆకాశమే హద్దుగా అంతస్తులపై అంతస్తులు నిర్మిస్తున్నా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితము శూన్యం. ఏదైనా ప్రమాదాలు జరిగితేనే జిహెచ్ఎంసి అధికారులు హడావుడి చేస్తారు కానీ నిర్మాణ దశలో ఉన్నప్పుడు ఇటువంటి అక్రమ నిర్మాణాలను పట్టించుకోరు, ఈ మధ్యనే చందానగర్ సర్కిల్లో రెండు భవనాలు అగ్ని ప్రమాదం జరిగి బుగ్గిపాలయ్యాయి.




కనీసం ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పడానికి కూడా స్థలము లేకుండా నిర్మాణాలు నిర్మిస్తున్నారని జిహెచ్ఎంసి అధికారులు ఇట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఇక్కడి అధికారులు ముదుపులే ధ్యేయంగా పనిచేస్తున్నారని క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ముడుపులు ఎవ్వరికి అందేవి వారికి అందుతున్నాయని అందువలన అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. జిహెచ్ఎంసి అధికారులకు అక్రమ నిర్మాణాలపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతులు కల్పించడంలో లేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎసిపి వెంకట్ రమణారెడ్డి, టిపిఎస్ సంతోష్ కుమార్, చైన్ మెన్ ఐలయ్య అక్రమ నిర్మాణాలను పరిశీలించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# శంషాబాద్ లో అరుదైన శాస్త్ర చికిత్స

**ఆరు నెలలుగా క్యాన్సర్ గడ్డతో యువకుడు నరకయాతన**

**ఆర్కాన్ ఆస్పత్రిలో 8 గంటలు కష్టపడి క్యాన్సర్ గడ్డ తొలగించిన డాక్టర్లు**

**ఇండియాలోనే ఇది అరుదైన ఆపరేషన్- చాతి సర్జన్ డాక్టర్ అరుణ్**




**రాజేంద్రనగర్, మే 25 (ప్రజా జ్యోతి):** ఇండియాలోనే ఇది అరుదైన ఆపరేషన్ అనజ చాతి సర్జన్ డాక్టర్ అరుణ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన కృష్ణ అనే యువకుడికి గత ఆరు నెల క్రితం వ్యవసాయం చేస్తుండగా ట్రాక్టర్ చాతికి తగిలి గాయపడ్డాడు అది కాస్త క్యాన్సర్ గడ్డ గా మారి ఎంతో ఇబ్బంది పడుతున్నాడని ఎన్ని ఆసుపత్తులు తిరిగిన తక్కువకపోవడంతో డాక్టర్ వంశీ సహాయంతో శంషాబాద్ లోని ఆర్కాన్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని అమెరికా,సింగాపూర్ రిటన్ చాతి సర్జన్ డాక్టర్ అరుణ్ సహకారంతో ఆర్కన్ ఆసుపత్రిలో 8 గంటలుగా సర్జరీ లో కష్టపడి యువకుడు ఇబ్బంది పడుతున్న ఛాతిలోని క్యాన్సర్ గడ్డను తొలగించారు. ఈ సందర్భంగా చాతి సర్జన్ డాక్టర్ అరుణ్ మాట్లాడుతూ కృష్ణ అనే పేషెంట్ కు చాతిలో అరుదైన క్యాన్సర్ సోకిందని ఈ క్యాన్సర్ ను కాండ్రోస్ అరుకోమా అంటారు. ఈ ఆపరేషన్ ఇండియాలోనే అరుదైన ఆపరేషన్ అన్నారు. ఈ ఆపరేషన్ హైదరాబాద్ లోని ఇతర ఆస్పత్రులలో చేస్తే దాదాపు పది లక్షల పైగా ఖర్చు అవుతుందన్నారు. శంషాబాద్ లోని ఆర్కాన్ ఆసుపత్రిలో అన్ని వస్తువులు ఉండడంతో డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి మిగతా డాక్టర్ రా సహకారంతో తక్కువ ఖర్చుతో యువకుడికి సర్జరీ చేసి చాతిలోని బోన్స్ ప్లాస్టిక్ సర్జరీ తో చేసి ఆపరేషన్ చూసి క్యాన్సర్ గడ్డను తొలగించి సర్జరీ సక్సెస్ చేయడం జరిగిందన్నారు. ఎనిమిది గంటలు కష్టపడి యువకుడికి ఛాతిలో ఉన్న క్యాన్సర్ గడ్డను పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఏడు రోజులపాటు పేషెంట్ ను అబ్జర్వేషన్ లో ఉంచి పూర్తిగా నయమయ్యాకే ఈరోజు డిశ్చార్జి చేయడం జరిగిందన్నారు. ఇకముందు కూడా పేషెంట్ ఆరు నెలలకు ఒకసారి జనరల్ చెకప్ చేసుకోవాలని అన్నారు. ఈ సర్జరీకి సంబంధించి ఆల్ ఇండియా గ్రూపులో కూడా డిస్కస్ చేయడం జరిగిందని అందరూ అభినందించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి, డాక్టర్లు వంశీ, ఖదీర్ ఖాన్, మధు వినయ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మే 25(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముప్పిడి సంమాయ్యా కు రూ.60,000/-, బొట్టు లత కు రూ.60,000/-, గౌరబోయిన రాజమ్మ కు రూ.28,500/-లకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు..అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు



దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు..



### ప్రణాళిక బద్ధంగా, ప్రాధాన్యత క్రమంలో కాలనీల అభివృద్ధి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ మే 25(ప్రజా జ్యోతి):** 125 – గాజుల రామారం డివిజన్ "వీనస్ రాక్స్ హైట్స్" నందు దాదాపు 36.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతులను కల్పించామని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలను ప్రణాళిక బద్ధంగా, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, సమ్మయ్య యాదవ్, బాబీ చౌదరి, దూలప్ప, శివా నాయక్, జునైద్, ఆసిఫ్, ప్రసాద్, వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీసీ. వేమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, సలహాదారులు శివరాం ప్రసాద్, శంకర్ రెడ్డి, మధు, సంయుక్త కార్యదర్శి బాల నాగ దుర్గా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ మే 25(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలోని 15వ వార్డు ప్రణీత్ ఫ్లోరా కాలనీ సభ్యుల ఆహ్వాన మేరకు కాలనీలో సందర్శించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఇటీవల వారి కాలనీలో మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయించిన సందర్భంగా కాలనీ వాసుల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భరత్ కుమార్, కాలనీ ప్రెసిడెంట్ నాగమణి, వైస్ ప్రెసిడెంట్ హరీష్, సభ్యులు పెద్దినేని, నాగరాజు, మరియు ఫ్లోరా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద కాలనీవాసులతోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన

**రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించాలంటూ ధర్నా**

**ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎంపీ, ఎమ్మెల్యే పట్టించుకోరా-**

**బీఆర్ఎస్ పార్టీ యూత్ డివిజన్ అధ్యక్షుడు రఘు యాదవ్**

**రాజేంద్రనగర్, మే 25 (ప్రజా జ్యోతి) :** ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎంపీ, ఎమ్మెల్యే పట్టించుకోరా అని బీఆర్ఎస్ పార్టీ యూత్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు రఘు యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద కాలనీవాసులతోపాటు రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించాలంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన ధర్నా. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాల నుండి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద జాతీయ రహదారి నుండి యువతలో ఉన్న 15 కాలనీలకు రైల్వే గేట్ ఏర్పాటు చేశారని అప్పటి నుంచి బాగానే ఉన్నా కొద్ది రోజులుగా రైల్వే అధికారులు రైల్వే ట్రాక్ పనులు నడుస్తున్నాయని చెప్పి ఇప్పుడు ఆ గోడను శాశ్వతంగా నిర్మాణం చేపట్టారన్నారు. గోడ నిర్మించడంతో కాలనీవాసులు తిరిగి రావడానికి సుమారు ఎనిమిది కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావలసి వస్తుంది అన్నారు. ఈ కాలనీలోని పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఆస్పత్రులకు నిత్యం కూలీ పనులు చేసుకోవడానికి వెళ్లే ఎంతోమంది ఈ గోడ నిర్మించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కనీసం అంబులెన్స్ రావాలన్న సమయానికి రావడం లేదన్నారు. కార్మికులైతే గోడలు




ఎక్కి దాటుతూ వెళుతున్నారని, ఇలా గోడ ఎక్కి దాటుతున్నప్పుడు రైలు ఢీకొని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు అన్నారు. ఎన్నోసార్లు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి దృష్టికి కాలనీవాసులు తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏమిటి అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకొని కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా గోడను తొలగించి రైల్వే గేట్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు. %ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ వెంకటేష్, సోమ శ్రీనివాస్, రాము యాదవ్, శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రంక్ డ్రైవింగ్ డ్రైవ్ 252 మంది నేరస్థుల అరెస్టు

**శేరిలింగంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వారాంతంలో స్పెషల్ డ్రంక్ డ్రైవింగ్ డ్రైవ్ నిర్వహించారు, ఈ సందర్భంగా మొత్తం 252 మంది నేరస్థులు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.ఈ చర్యలో భాగంగా, పోలీసులు 199 ద్విచక్ర వాహనాలు, 10 త్రిచక్ర వాహనాలు, 43 నాలుగు చక్రాల వాహనాలు మరియు భారీ వాహనాలు లేని వాహనాలను స్వాధీనంచేసుకున్నారు.పట్టుబడిన వారిలో, 228 మంది నేరస్థుల వద్ద 35 ఎంజి/100 ఎమ్ఎల్ , 200 ఎంజి/100 ఎంఎల్ మధ్య బ్లడ్ ఆల్కహాల్ కాన్సంట్రేషన్ (%దీూజ%) స్థాయిలు ఉన్నట్లు గుర్తించారు.మరో 18 మంది నేరస్థుల వద్ద 201 ఎం జి/100 ఎం ఎల్ , 300 ఎం.జి/100 ఎం ఎల్ మధ్య బిఏసి స్థాయిలు ఉండగా, 6 మంది నేరస్థులు 301 ఎం జి/100 ఎం.ఎల్ , 500 ఎం జి/100 ఎంఎల్ మధ్య ప్రమాదకరమైన అధిక బి ఏ సి స్థాయిలు ఉన్నట్లు గుర్తించారు.అందరు నేరస్థులను న్యాయస్థానం ముందు హాజరుపరుస్తారు.సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అందరు వాహనదారులను మద్యం తాగి వాహనం నడపకుండా



ఉండాలని కోరుతున్నారు,ఎందుకంటే ఇది వారి ప్రాణాలకు మాత్రమే కాకుండా రోడ్డుపై ఉన్న ఇతరుల ప్రాణాలకు కూడా హాని కలిగిస్తుంది. ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు జరిగితే,నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (హత్యకు సమానం కాని నేరపూరిత నరహత్య) కింద అభియోగం మోపబడుతుంది, దీనికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్ష,జరిమానా విధించబడుతుంది.

# సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు ఎత్తివేత మానుకోవాలి

**గురుకుల కళాశాల ఎత్తివేత దళిత విద్యార్థులకు తీవ్ర నష్టం**

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నరసింహులు**



**కల్హేర్. 25.మే. ప్రజా జ్యోతి :** సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్ కళాశాలలు ఎత్తివేత నిర్ణయాని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ అనాలోచిత విధానాలతో దళిత పేద విద్యార్థులకు తీవ్రని నష్టం జరుగుతుందని కెవిపియఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొరారి నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు నారాయణఖేడ్ లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కార్యకర్తల సమావేశం జరిగింది.. ఈసందర్భంగా కొరారి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 జిల్లాలో 12 సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. జిల్లాలో రాయికోడ్ గురుకుల కళాశాలను ఎత్తివేత, కొండాపూర్ బైపిసి, జహీరాబాద్ ఎమ్మెల్టి, సింగూర్ ఒకే, హత్నూర ఫార్మా టెక్నాలజీ, బైపీసీ గ్రూపుల ఎత్తి వేతకు ప్రయత్నిస్తుందని అన్నారు. దీంతో పేద మంది విద్యార్థులు తీవ్ర నష్ట పోతారని అన్నారు. కళాశాలలు కోర్సుల ఎత్తివేతను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్, సామాజిక సంఘం నాయకులు కొటారి లలాప్ప, నాందేవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు..

## హైదర్ గూడలో ఘనంగా ముగిసిన ప్రణవ భక్త సమాజం శతాబ్ది ఉత్సవాలు





**రాజేంద్రనగర్, మే 25 (ప్రజా జ్యోతి)** పూర్ణాహుతి, గణపతి సహిత రుద్రహోమం, మహాత్ముల దివ్య ప్రవచనం లతో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా హైందవ నగర్ ప్రణవ భక్త సమాజం ఏకశత పంచోత్తర మహోత్సవాలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు నిర్వహించారు. నిత్యాన్నదానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరి రోజు ఆదివారం నాడు శ్రీశ్రీశ్రీ పరిశుద్ధానందగిరి స్వామీ, శంకరానందగిరి స్వామి, వీరానంద బ్రహ్మచారి దివ్య ప్రవచనములు భక్తులను అలరించాయి. ప్రణవభక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నరసింహ, ఇతర బాధ్యులు పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, కొండమీది హరినాథ్, ఎన్.బి. హరినాథ్, ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, మెంద్ర కొమురయ్య తదితరులను రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తదితరులు సన్మానించారు. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన సమాజం నిర్వాహకులను ఆయన అభినందించారు మూడు రోజుల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం సహకరించిన యువకులను ప్రణవ భక్త సమాజం నిర్వాహకులు సన్మానించారు.

# చేవెళ్లలో జన సేవాదళ్ శిక్షణ శిబిరం ప్రారంభం



**చేవెళ్ల మే 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిపిఐ రాష్ట్రస్థాయి జనసేవదళ్ శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభం అవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ పాల్గొంటారని తెలిపారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ప్రారంభించిన జన సేవా దళ్ కార్యక్రమాన్ని భారీ విపత్తులు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు వారికి అండగా సహాయ కార్యక్రమాలలో పాల్గొని సేవా కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. మతోన్మాద మూకలు ప్రజల మధ్య చీలికలు తెచ్చి విచ్చినానికి పాల్పడినప్పుడు మతోన్మాదులకు వ్యతిరేకంగా జనసేవ దళ్ కార్యకర్తలు అండగా నిలబడతారని అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఆరు రోజులపాటు జరిగే జనసేవా దళ్ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర అగ్ర నాయకులతోపాటు జిల్లా నాయకులు పాల్గొంటారని కావున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పార్వతాలను కే రామస్వామి పాల్గొన్నారు.



## ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే లక్ష్యం

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**

**కుత్బుల్లాపూర్ మే 25 (ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలోని 15వ వార్డు ప్రణీత్ ఫ్లోరా కాలనీ సభ్యుల 15వ వార్డు మాజీ కౌన్సిలర్ భారత్ కుమార్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ వారు మర్యాదపూర్వకంగా శంభీపూర్ కార్యాలయంలో కలిసారు. ఇటీవల వారి కాలనీలో మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయించిన సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అని తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నాగమణి, వైస్ ప్రెసిడెంట్ హరీష్, సభ్యులు పెద్దినేని, నాగరాజు, ఫ్లోరా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కోలాన్ హనుమంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గాజులరామారం దేవ భూమి నగర్ కమిటీ సభ్యులు"



**కుత్బుల్లాపూర్ మే 25(ప్రజా జ్యోతి) :** 125 డివిజన్ గాజులరామారం దేవ భూమి నగర్ కమిటీ సభ్యుల బృందం, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలాన్ హనుమంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, పార్టీ కార్యక్రమాలు, ప్రజాసమస్యలు మరియు స్థానిక అభివృద్ధి అంశాలపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా వారు పార్టీ ఆదేశాలకు కట్టుబడి పనిచేసే విధంగా తమ నిబద్ధతను వ్యక్తపరిచారు. కోలాన్ హనుమంత్ రెడ్డి నాయకత్వం, మార్గదర్శనంపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణపై అవగాహన పొందారు.

ఎస్సీ స్మశాన వాటికలో వసతుల కల్పనకు కృషి

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 25 (ప్రజా జ్యోతి):** మనసురాబాద్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ కుంట్లూర్ రోడ్డులో ఉన్న ఎస్సీ స్మశాన వాటికలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హయత్ నగర్ ఎస్సీ గ్రామ పెద్దలతో కలిసి పర్యటించి అక్కడ కావాల్సిన వసతులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ స్మశాన వాటికలో అన్ని రకాల వసతులు స్నానపు గదులు, నీటి సౌకర్యం, మూత్రశాలలు, మెయిన్ గేట్, హైమాస్ట్ లైట్లు, విద్యుత్ దహన శాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనుల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూరి, సత్యనారాయణ, నర్సింహా, జంగయ్య, వెంకటేష్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## క్రీడ భారతి విక్టరీ ర్యాలీ విజయవంతం

**-క్రీడా భారతి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంత్**

**హైదరాబాద్, మే 25 (ప్రజా జ్యోతి) :** ఆపరేషన్ సిందూర్ తిరంగ ర్యాలీ విజయవంతంగా ముగిసిన సందర్భంగా క్రీడ భారతి తెలంగాణ ప్రాంతం నిర్వహించిన విక్టరీ ర్యాలీ ఆదివారం ఉదయం 7 నుంచి 8 వరకు బిహెచ్ఇఎల్ సమీపంలో జరిగిందని క్రీడా భారతి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ర్యాలీని అధ్యక్షులు క్రీడ భారతి తెలంగాణ ప్రాంతం డి. సతీష్ గౌడ్ నిర్వహించారు. క్రీడ భారతి 250 మంది సభ్యులు, మద్దతుదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.శ్రీనివాస్(రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్), వి.శ్రీనివాస్(రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్), రఘునందన (రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్), ఎన్సిసి ఇన్స్ ట్రక్టర్)లు ముఖ్య అతిథులుగా హాజరైన దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించారు. హాజరైన వారిని ఘనంగా సత్కరించారు. ర్యాలీలో విజయవంతం చేసిన క్రీడ భారతి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింధు హాస్పిటల్ వారి సౌజన్యముతో ఉచిత హెల్త్ క్యాంప్

**శేరిలింగంపల్లి,మే 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ శ్రీ నాగసాయి దేవాలయంలో బీజేపీ ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్ సింగ్ ఆధ్వర్యంలో సింధూ హాస్పిటల్ వారు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు.లక్ష్మీ నగర్,ఓంకార నగర్ బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని,రక్త పరీక్షలు,ఇతర ఆరోగ్య పరీక్షలు చేసుకొని,డాక్టర్ నీ సంప్రదించి,వారి సూచన మేరకు హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అతి తక్కువ ఖర్చుతో చేస్తామని వారు తెలిపారు, ముఖ్యంగా నిరుపేదలకు ఈ హెల్త్ క్యాంప్ ఎంతగానో తోడ్పాటును ఇచ్చింది,ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాచమళ్ల నాగులు గౌడ్,మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,దేవాలయ కమిటీ చైర్మన్ పర్వంది నాగులు,బీజేపీ మాజీ అధ్యక్షులు మాణిక్ రావు, బీజేపీ నాయకులు గణేష్ ముదిరాజ్, రత్నకుమార్, ప్రభాకర్, భాషా, శ్రీనివాస్, రాము, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో ఇంద్రేశం రోడ్డు మరమ్మతులు





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** ఇంద్రేశం - దౌల్తాబాద్ రహదారి పూర్తిస్థాయి మరమ్మతుల కోసం త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం రోజు ఇంద్రేశం చౌరస్తా వద్ద పూర్తిగా ధ్వంసమైన రహదారిని ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. వర్షాకాలంలో వాహనాలు వెళ్లేందుకు.. ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఇటీవల తమ దృష్టికి తీసుకొని రావడం జరిగిందని ఆయన తెలిపారు. వెంటనే 20 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం చౌరస్తా వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణానికి ఇంద్రేశంతో పాటు. రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల, ఐనోలు, బచ్చు గూడెం, పోచారం తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ రహదారినే వినియోగిస్తారని తెలిపారు. గతంలో ఇంద్రేశం నుండి పెద్దకంచెర్ల వరకు 22 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.కొన్ని అనివార్య కారణాల వలన నిధుల కేటాయింపు రద్దు కావడం మూలంగా.. తిరిగి రహదారి మరమ్మత్తులు చేపట్టారని. ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. తాత్కాలిక మరమ్మత్తుల కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు కేటాయించగా.. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేవని తెలిపారు. తక్షణ మరమ్మతుల కోసం సొంత నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే మరో మారు ప్రభుత్వంతో చర్చించి పూర్తిస్థాయిలో రహదారి విస్తరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణ చేపట్టిన విధంగా ఇంద్రేశం నుండి పెద్దకంజర్ల వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు నర్సింలు, అంతిరెడ్డి, బండి శంకర్, శివారెడ్డి, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్ష ప్రశాంతం

**౨- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి , మే 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ తార డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి తో కలిసి పరిశీలించారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ తార డిగ్రీ, కళాశాలలో గ్రామ పాలన అధికారి పరీక్షలు పగడబ్బందిగా నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా ముగిందన్నారు. మొత్తం అభ్యర్థులు 265 గాను 250 మంది పరీక్షకు హాజరు కాగా 15 మంది అభ్యర్థులు గైర్ హాజరైనట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అన్ని విధాలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రత ఏర్పాటు చేశారని చెప్పారు.మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా గ్రామ పరిపాలన అధికారి పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్టు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా మహిళలు స్కై వారియర్స్. మహిళా సాధికారతకు నాంది




**సంగారెడ్డి , మే 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ఈ రోజు ఆదివారం నిర్వహించిన 122వ ఎపిసోడ్, మన్ కి బాత్ కార్యక్రమంలో భాగంగా డ్రోన్ దిధీ- కిసాన్ డ్రోన్ పై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా గ్రామీణ మహిళలు డ్రోన్ ద్వారా వ్యవసాయ పనులు చేపట్టి నూతన విప్లవానికి నాంది పాలికినారాని అన్నారు. మహిళా సాధికారత నాంది అన్నారు. సంగారెడ్డి జిల్లా మహిళల పై ప్రశంసలు కురిపించారు. గ్రామీణ మహిళలు డ్రోన్ దీదీలుగా మారి వ్యవసాయంలో నూతన విప్లవాన్ని తీసుకువస్తున్నారని, తెలంగాణాలోని సంగారెడ్డి మహిళలు అందుకు నిదర్శనమని నరేంద్రమోదీ అన్నారు. సంకల్పానికి సాంకేతిక పరిజ్ఞానం తోడైతే ఏదైనా సాధించవచ్చని నిరూపించారని అన్నారు. ఆ మహిళలు డ్రోన్ ల సహాయంతో 50 ఎకరాల విస్తీర్ణంలో మందుల పిచికారీ పనిని నిర్వహించరని, మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగానే కాక స్కై వారియర్స్ గా గుర్తింపు పొందారని అభినందించారు. భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ ప్రశంసలతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అధికారులు, జిల్లా ప్రజల హర్షం వ్యక్తం చేశారు.



నా ప్రియమైన దేశవాసులారా! పొలాలతో పాటు ఆకాశపు ఎత్తులలో కూడా పని చేస్తున్న అనేక మంది మహిళలు ఈరోజుల్లో ఉన్నారు. అవును! మీరు సరిగ్గానే విన్నారు... ఇప్పుడు గ్రామీణ మహిళలు డ్రోన్ దీదీలుగా మారి డ్రోన్ ఎగురవే స్తున్నారు. వ్యవసాయంలో కొత్త విప్లవాన్ని తీసుకువ స్తున్నారు. మిత్రులారా! తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో కొంత కాలం కిందటి వరకు ఇతరులపై ఆధారపడ్డ మహిళలు ఇప్పుడు స్వయంగా డ్రోన్ ద్వారా 50 ఎకరాల భూమిలో మందుల పిచికారీ పనిని పూర్తి చేస్తున్నారు. ఉదయం మూడు గంటలు, సాయంత్రం రెండు గంటలు పని చేస్తున్నారు. అంతే..పని పూర్తయి పోతుంది. ఎండ వేడి లేదు, విషపూరిత రసాయనాల ప్రమాదం లేదు. మిత్రులారా! గ్రామస్తులు కూడా ఈ మార్పును మనస్ఫూర్తిగా అంగీకరించారు. ఇప్పుడు ఈ మహిళలు 'డ్రోన్ ఆపరేటర్లు'గా కాదు, 'స్కై వారియర్స్'గా గుర్తింపు పొందారు. సాంకేతికత, సంకల్పం కలిసి నడిచినప్పుడు వస్తుందని ఈ మహిళలు నిరూపిస్తున్నారు. భారత ప్రధాన మంత్రి మోడీ గారి తెలుగు అనువాదం

## పాపిరెడ్డి నగర్ కు కేశవరెడ్డి మృతి తీరని లోటు

**బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి**



**కూకట్ పల్లి, మే 25 (ప్రజా జ్యోతి) :** కేశవరెడ్డి మృతి తీరని లోటు అని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. బస్తీలోని శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయం ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తూ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్గా విధులు నిర్వహించిన కేశిరెడ్డి కేశవ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఆదివారం ఆలయ ప్రాంగణంలోని కమిటీ హాల్ ముందుగల (రోడ్ నెంబర్ 15 సి బ్లాక్) లో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి హాజరై కేశవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కేశవరెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భగవంతు రెడ్డి, క్యాషియర్ నరసింహులు, .కె.వి. రాజు, ఏ భూపాల్ రెడ్డి, జి లక్ష్మీకాంత్ రెడ్డి, ఏ ప్రభాకర్, హనుమంత రెడ్డి, తిరుపతిరెడ్డి, తాటి కిరణ్, శంకర్ రెడ్డి, రాజయ్య, వనం ఆంజనేయులు, మల్లేష్ మేస్త్రి, శంకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఐలయ్య. భాస్కర్ గుప్తా. ఎస్ నర్సిరెడ్డి. శ్రీకాంత్ రెడ్డి చారి, మహేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శివ గౌడ్, రాము, కృష్ణారెడ్డి, శరత్ రెడ్డి, టి ఆంజనేయులు, మల్లికార్జున్, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మి, అరుణ, ఇతర పెద్దలు బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంచనాలతో హెడ్ కానిస్టేబుల్ విజయ్ అంత్యక్రియలు

**షాబాద్ మే 25(ప్రజా జ్యోతి):** శనివారం రాత్రి విధి నిర్వహణలో ఆక్సిడెంట్ లో గాయపడి చనిపోయిన దాదే విజయ్ కుమార్ (హెడ్ కానిస్టేబుల్) అంత్యక్రియలు ఆయన స్వగ్రామం అయిన కూర్వగూడ లో ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. ఈ అంతక్రియలలో శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్, శంషాబాద్ డివిజన్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్,శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది,విజయ్ కుమార్ (2006) బ్యాచ్ సభ్యులు అందరూ అంతక్రియలలో పాల్గొనడం జరిగింది.

# రక్తదానం చేద్దాం- ప్రాణదాతలుగా నిలుపుదాం.

**షాబాద్ మే25(ప్రజా జ్యోతి ):** రక్తం కొరత కారణంగా ఎన్నో అమూల్యమైన ప్రాణాలు అర్ధాంతరంగా నశిస్తున్న పరిస్థితి చూస్తుంటే మనసు కలిచివేస్తోంది. అద్దం కొడతతో కీలక సమయాల్లో రక్తం అందక ఎందరో రోగులు బాధపడుతున్నారు. అలాంటి విషాద ఘటనలకు చెక్ పెట్టేందుకు, శాద్నగర్లోని 4%ఖ% ఫిట్నెస్ నిర్వాహకుడు మధుకర్ రెడ్డి ముందుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి ఆధ్వర్యంలో, మెగా రక్తదాన శిబిరాన్ని శాద్నగర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువత, ఫిట్నెస్ ప్రియులు, సామాజిక కార్యకర్తలు విస్తృతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.... రక్తదానం ద్వారా మనం ఒక ప్రాణాన్ని కాపాడగలుగుతాం. ప్రతి వ్యక్తి ఏడాదిలో కనీసం ఒక్కసారి రక్తం దానం చేయగలిగితే, రాష్ట్రంలో రక్త కొరత సమస్యకి స్థిర పరిష్కారం లభించవచ్చని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని చూసి పలువురు యువత ప్రేరణ పొందారని, 4- ఫిట్నెస్ వంటి ఫిట్నెస్ సెంటర్లు ఇటువంటి సామాజిక బాధ్యత గల కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని యువ నేత లక్ష్మణ్ కుమార్ ప్రశంసించారు. మంచి




ఆరోగ్యం కంటే గొప్ప సేవ ప్రాణదానం లేదు. రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరూ నిజమైన హీరోలే, అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన యూనిట్లు తలసీమియా, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర శస్త్ర చికిత్సలలో ఉన్న రోగులకు అందించనున్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనవారు రఘువీర్ రెడ్డి ముక్తేశ్వర వంశీ గౌడ్ వేణు గోపాల్ కోట భరత్ హాజిపల్లి నవీన్ కుర్వగడ్డ భాను మదుసుదన్ రేడ్డి ఉదయ్ గని సాయి అజ్మీర్ రఫీక్ సాత్విక్ సురేష్ చరణ్ కృష్ణ మోహన్ సతీష్ పాల్గొనారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో టిజేఎఫ్ కీలక భూమిక పోషించింది

**కుత్బుల్లాపూర్ మే 25(ప్రజా జ్యోతి):** కూకట్పల్లి: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే ఏకైక నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆదివారం టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయా సాగర్, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ లతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో అల్లం నారాయణ నేతృత్వంలో ఆవిర్భవించిన జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర ఆకాంక్ష సకారం అయ్యేవరకు అన్ని రాజకీయ శక్తులను , ప్రజా సంఘాలను, వివిధ వర్గాలను , ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. స్వరాష్ట్ర సాధన తర్వాత కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి 50



కోట్ల నిధులను కేటాయించడంతోపాటు సంక్షేమానికిఎంతగానో కృషి చేసిందన్నారు. అదేవిధంగా అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా జర్నలిస్టులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో టీజేఎఫ్ ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు భాస్కర చారి, ఆనంద్ రావు, బొమ్మ గోపి, షబ్బీర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్ పై నుంచి పడి మహిళ మృతి



**చేవెళ్ల మే 25(ప్రజా జ్యోతి):** స్కూటర్పై కూర్చొని ప్రమాదవశాత్తు జారిపడి మహిళ మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మంగలి సత్యనారాయణ భార్య మంగలి లక్ష్మి 32 చేవెళ్ల పట్ల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో ఆయాగ పనిచేస్తుంది అయితే రోజు మాత్రమే ఉదయం 8:30 గంటలకు పాఠశాలకు వెళ్లేందుకు బయలుదేరి వచ్చింది అయితే ఆమె వచ్చే వరకు బస్సు వెళ్లిపోవడంతో సమయానికి పాఠశాలకు చేరుకోవాలని ఆత్రుతతో అటుగా వెళుతున్న మహేందర్ స్కూటర్ను లెఫ్ట్ అడిగి లక్ష్మీ స్కూటర్ పై కూర్చుని కొద్ది దూరం వెళ్లగానే ప్రమాదవశాత్తు జారి పడింది దీంతో ఆమెకు తలకు తీవ్ర రక్త గాయాలు కావడంతో హుటాహుటిన పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలకు తరలించారు అక్కడే చికిత్స పొందుతూ లక్ష్మీ మృతి చెందింది మృతురాలు భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

## విజయ సింధూర్ తిరంగా ర్యాలీ

**పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** భారత దేశ పరాక్రమానికి ప్రతీక అయిన ఆపరేషన్ సింధూర్ విజయాన్ని స్మరించుకుంటూ, మన సైనికుల వీరత్వాన్ని మరియు త్యాగాన్ని గౌరవిస్తూ సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న తిరంగా ర్యాలీ దిల్సుఖ్నగర్ బస్ స్టాండ్ నుండి అష్టలక్ష్మి దేవాలయ ఆర్చ్ వరకు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మరియు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎల్బీనగర్ అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ రంగారెడ్డి మరియు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి తిరంగా యాత్రలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# అల్లాపూర్ మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్ లు కాంగ్రెస్ లోనే కొనసాగింపు

**-పార్టీ కోసం పని చేయండి మీకోసం నేనున్నానంటూ**

**-కార్యకర్తలకు అభయమిచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూర్ మే 25 ప్రజా జ్యోతి:** తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నందిని గౌడ్, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇట్టి విషయం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో యాదయ్య ను మాట్లాడిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి యాదయ్య నువ్వు పార్టీని వీడాల్సిన అవసరం లేదని పార్టీ కోసం పని చేయాల్సిన కార్యకర్తలు వెనకడుగు వేయడం సరైన పద్ధతి కాదని స్వయంగా చెప్పడంతో రాజీనామా చేసిన యాదయ్య గౌడ్ వెనక్కి తగ్గారు. ఆదివారం రోజు అల్లాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కి చెందిన ఒక్క కార్యకర్త కూడ పార్టీని వీడవద్దని కార్యకర్తలకు ఏ అవసరం వచ్చిన తాను ఉన్నానని భరోసా కల్పించారు. పార్టీలో గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తలే ముఖ్యమైన వ్యక్తులుగా భావిస్తున్నామని చెప్పారు. అంతేకానీ పార్టీకి రాజీనామా చేయడం కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి దూరం అవ్వడం సమంజసం కాదని చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన సమయంలో నా విజయం కోసం పనిచేసిన మీకు నేను ఎల్లపుడు అండగా ఉంటానని స్వయంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్ కు భరోసా కల్పించారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం ఎప్పుడైనా తన వద్దకు రావచ్చని భరోసా కల్పించారు. ఎవరో ఏదేదో చెబుతున్నారని అనవసరంగా ఇబ్బందులకు గురి కావద్దని చెప్పారు. ముఖ్యంగా పార్టీ కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విషయంలో ముందుండి నడిపించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. ఎమ్మెల్యే నివాసంలో కలిసిన వారిలో అల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, వీరయ్య గౌడ్,కృష్ణ రెడ్డి, ప్రశాంత్ గౌడ్.బి రమేష్,శ్రావణ్ గౌడ్, మోహన్ రాథోడ్, నారాయణ చారి మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉన్నారు.

# తాండూర్ లో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలాట అనేది అవాస్తవం

- **కాంగ్రెస్ పార్టీ అంటే ఒక కుటుంబం లాంటింది**
- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకే నామినేటెడ్ పదవులకు అవకాశం ఇచ్చారు**
- **ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కొత్త పాత తేడా లేకుండా సముచిత స్థానం కల్పిస్తున్నారు**
- **బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి**



**బషీరాబాద్ మే 25 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల మార్కెట్ చైర్మన్ జి మాధవరెడ్డి ఆదివారం రోజు ఒక ప్రకటనలోమాట్లాడుతూ తాండూరులో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలాట అనేది ఒక పత్రికలో రావడం జరిగింది అది అవస్తవం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక కుటుంబం లాంటిది, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు సముచిత స్థానం గౌరవం కల్పించారు. తాండూర్ నియోజకవర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులకే మార్కెట్ కమిటీ, చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా, దేవాదాయ శాఖ చైర్మన్లుగా, సభ్యులకు అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ వారికి కూడా భవిష్యత్తులో మంచి అవకాశం ఇస్తామని ఎమ్మెల్యే అన్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యేనాయకత్వంలో తాండూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలు గెలిపించే విధంగా కృషి చేస్తామని అన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారంగా మండల గ్రామ పార్టీ నిర్మాణ కమిటీలో సీనియర్ కాంగ్రెస్ వారికి సముచిత స్థానం కల్పిస్తామనిఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారని మార్కెట్ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు.



## ఘనంగా లక్ష్మీ బ్రిస్త్రో కేఫ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** బాలాపూర్ చౌరస్తా పరిధిలో బజాజ్ ఎలక్ట్రానిక్ పరిధిలో నూతనంగా ప్రారంభోత్సవమైన లక్ష్మీ బిస్త్రో రెస్టారెంట్ ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా యాజమాన్యం వారు మాట్లాడుతూ కస్టమర్లే దేవుళ్ళుగా భావించి ప్రారంభోత్సవం చేసినారు చక్కటి శాకాహార మాంసాహార భోజనాలు తో పాటు కేఫ్ కి సంబంధించిన చక్కటి రుచికరమైన బిస్కెట్స్ అన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు మన తెలుగు వారి వంటలు మన ఇంటిలోనే చేసుకునే తినే విధంగా రుచులు ఉంటాయని లక్ష్మీ రెస్టారెంట్ యాజమాన్యం అన్నారు సామాన్యుడికి అందుబాటులో ఉండే ధరలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సి చంద్రకాంత్ శ్రీకాంత్ నర్సింగ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## స్వేరో ఆధ్వర్యంలో ఘనంగా విక్టరీ డే

**...స్వేరో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోర్ర సురేష్ కుమార్**



**చిన్నకోడూర్, మే 25(ప్రజాజ్యోతి):** మండల పరిధి అనంతసాగర్ గ్రామంలో స్వేరో ఆధ్వర్యంలో ఘనంగా విక్టరీ డే ను నిర్వహించారు .ఈ సందర్భంగా స్వేరో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోర్ర .సురేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ముఖ్యంగా దళిత బహుజన సమాజాల సామాజిక న్యాయ పోరాటంలో ఒక బంగారు ఘట్టం. ఈరోజు విక్టరీ డే గా జరుపుకోవడం జరిగిందన్నారు. కేవలం ఒక విజయం దినోత్సవం కాదు. అణచివేతకు గురైన సమాజాల నుంచి వచ్చిన బాలికలు అసాధ్యాన్ని సాధించిన గొప్ప సందేశాన్ని ప్రపంచానికి అందించిన ఈరోజు. మలవతు పూర్ణ ,సాధనపల్లి ఆనంద్ కుమార్ అనేఇద్దరు స్వేరో విద్యార్థులు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం ఎవరెస్టును అందించి. చరిత్ర సృష్టించారు. చేరో విక్టరీ డే కేవలం జ్ఞాపకాల పరిమితం కాకుండా. స్ఫూర్తిదాయకంగా చర్యల ద్వారా గ్రామాలలో తండాలలో పట్టణాలలో పిల్లల కలలను బలపరిచే ప్రేరణ దినంగా మార్చాలి. జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వేరో విక్టరీ డే కో కన్వీనర్, బిపిఎల్ మెట్ల. శంకర్, పిపిఎల్ జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల నర్సింలు, స్వేరో మాజీ ఉపాధ్యక్షులు బాబు, పిపిఎల్ జిల్లా నాయకులు చేవెళ్ల.మోహన్, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు

**చేర్యాల,మే 24(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణకేంద్రంలో సీడ్స్ %డ% ఫర్టిలైజర్ షాప్ లలో తనిఖీలు నిర్వహించారు చేర్యాల సీఐ శ్రీను, మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, ఏఈఓ ప్రవీణ్, రవళి,ప్రొబిషనర్ ఎస్ఐ సమత.ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**తొగుట మే25( ప్రజా జ్యోతి):** మండలం గుడికందుల గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షుడు బిజెపికి చెందిన ఉప్పరి శ్రీనివాస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, గుడికందుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు బ్రె%శి%కల స్వామి ఓలపుకరుణాకర్ చిక్కుడు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**తొగుట మే25 (ప్రజా జ్యోతి:** మండలం లో ఆదివారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దివంగత మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సతీమణి సోలిపేట సుజాతమ్మ లతో కలిసి పర్యటించారు. తుక్కాపూర్ లో బి ఆర్ ఎస్ నాయకులు చిక్కుడు రాజు, పెద్ద మాసాన్ పల్లి లో టిఆర్ఎస్ నాయకులు పన్యాల మధుసూదన్ రెడ్డిల కుమార్తె, కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.. అనంతరం పెద్ద మాసాన్ పల్లి లో బిఆర్ఎస్ నాయకులు కోల కనకయ్య గౌడ్ ను ఎమ్మెల్యే పరామర్శించారు. ఇటీవల కనకయ్య గౌడ్ తండ్రి సిద్ధాగౌడ్ మరణించాడు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గడీల అనిత లక్ష్మారెడ్డి,దోమల కొమురయ్య, చిలువేరి మల్లారెడ్డి, వేల్పుల స్వామి, బక్క కనకయ్య, బోధనం కనకయ్య, కంది రాంరెడ్డి, మాదాసు అరుణ్ కుమార్,పన్యాల ప్రవీణ్ రెడ్డి,చిక్కుడు రమేష్, ఆల్వాల రాజిరెడ్డి, చిప్ప నర్సింలు, బోయిని శ్రీనివాస్, నర్సింహారెడ్డి, పాత్కుల బాలేష్, పిట్ల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

### వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



దోమ మే 25 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామ వాస్తవ్యులైన దొరశెట్టి శ్రీశైలం కూతురు వధువు అనన్య వరుడు విజయ్ కుమార్ ల వివాహ మహోత్సవం ఆదివారం నాడు తాండూర్ పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలో పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,వికారాబాద్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు లాల్ క్రిష్ణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,దోమ మండల పిఏసియస్ చైర్మన్ యాదవ రెడ్డి,బంగ్లా యాదయ్య గౌడ్,రమేష్ కుటుంబ సభ్యులు శాంతు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల రామయ్య తలంబ్రాలు అందుకున్న చైర్మన్ బల్లి శ్రీ నివాస్



**గజ్వేల్ ప్రజాజ్యోతి మే 25:** భద్రాచల రామయ్య కళ్యాన ముత్యాల తలంబ్రాలు, కళ్యాన శేషవస్త్రాలను ఆదివారం నాడు మర్కూక్ మండలం అంగడికిష్టాపూర్ లోని ఉమామహేశ్వరదేవాలయం చైర్మన్ బల్లి శ్రీనివాస్ దంపతులకు తలంబ్రాల పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్బంగా ఉమామహేశ్వరదేవాలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రాచల కళ్యానానికి వడ్లను ఒలిచి గోటి తలంబ్రాలు అందించామని, తిరిగి కళ్యాన ముత్యాల తలంబ్రాలు స్వయంగా మా ఇంటికే రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికీ తలంబ్రాలు అందించాలన్న రామకోటి రామరాజు సంకల్పం గొప్పదన్నారు. రామయ్య తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం అన్నారు.

## కూరెళ్ళలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

**కోహెడ, మే 25 (ప్రజా జ్యోతి):** కోహెడ మండలం కూరెళ్ళలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీకి అధ్యక్షుడిగా చిట్యాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా పొన్నాల శంకర్ లను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ,దళిత హక్కుల పరిరక్షణకు కృషి చేయడం, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా వ్యాప్తి చేయడమే తమ లక్ష్యమని నాయకులు తెలిపారు.తమ నియామకానికి సహకరించిన మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వేల్పుల జాన్, కూరెళ్ళ అంబేద్కర్ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, శంకర్ లు పేర్కొన్నారు. కాగా నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా చిట్యాల లింగయ్య, కొమురయ్య, బాలయ్య, ఉపాధ్యక్షుడిగా చిట్యాల రాజమల్లు, కోశాధికారిగా చిట్యాల రాజేశ్, అజయ్, ఆర్గనైజర్లుగా కొంక సతీష్, బోయిని శ్రీకాంత్, కార్యద ర్శులుగా చిట్యాల ఐలయ్య, చిట్యాల శ్రీకాంత్, గౌరవ సలహా దారులుగా పొన్నాల రవీందర్, కట్ల అంజిబాబు, చిట్యాల బాబు, చిట్యాల కుమారస్వామి, మాంకాల శంకర్ లను నియ మించినట్లు అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. స్పష్టం చేశారు.

## ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ మహిళకు తీవ్ర గాయాలు



**తాండూర్ మే 25 ప్రజా జ్యోతి :**ఆర్టీసి డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ మహిళకు తీవ్ర గాయాలు అయిన ఘటన ఆదివారం రోజు ఉదయం చోటుచేసుకుంది. కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామానికి వెళ్లిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులను ఎక్కించుకొని తాండూరుకు తిరుగు ప్రయాణంలో గ్రామానికి చెందిన బాయమొళ్ళ బాలమణి అనే 54 సంవత్సరాల మహిళా తన తల్లి అయిన మాణిక్యమ్మను తాండూర్ వెళ్ళే ఆర్టీసీ బస్సులో ఎక్కించి బస్సు లోనుండి దిగే క్రమంలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆర్టీసీ బస్సు నంబర్ టీజి 34జెడ్ 0059 గల బస్సును ముందుకు తీసుకు వెళ్లడంతో బస్సులో నుండి దిగుతున్న బాలమణి అదుపుతప్పి బస్సు టైర్ల కింద పడటంతో ఎడమ కాలు మీద నుండి బస్సు టైర్ వెళ్లగా ఆమె ఎడమ కాలుకు బలమైన రక్తపు గాయం అయినదని చెప్పారు.ఇది గమనించిన స్థానికులు తీవ్ర గాయాలకు గురైన ఆ మహిళను చికిత్స కోసం తాండూర్ లోని ఆస్పత్రికి తరలించారని చెప్పారు. అక్కడి చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ పట్టణానికి తరలించాలని సూచించినట్లు చెప్పారు. మహిళ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హుస్నాబాద్, మే 25 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని బిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం 1997- 1998 పదోవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పచ్చిమట్ల సరళ, అరుణ, మాధవి, ప్రేమలత, సరూప , ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పూర్వ విద్యార్థులు నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దాదాపు 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ కలుసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్ననాటి మధుర స్మృతులను ఒకరికొకరు పంచుకొంటూ సమ్మేళనంలో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలతో సంతోషంగా గడిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు నాటి గురువుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ హెచ్ఎం వీ చంద్రయ్య, ఉపాధ్యాయులు కే చంద్రయ్య, కనకయ్య, సంధ్య వాణి, స్వర్ణ లీల, శోభ రాణి, విద్యార్థులు స్వప్న, రజిత, సిహెచ్ లక్ష్మి, రాజేశ్వరి, రాధిక, అపర్ణ, జ్యోతి, నాగరాణి, అనసూర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వస్థిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వవసునామ సంవత్సర వైశాఖ బహుళ అమావాస్య, మంగళవారం



**మోమిన్ పేట్ మే 25 (ప్రజా జ్యోతి):** 27/05/2025 రోజు శ్రీ శ్రీ శ్రీ శనైశ్చర స్వామి జ న్మో త్స వా న్ని పురస్కరించుకొని ఎన్కతల (ఏనుగుతల) క్షేత్రం లో హంసారుడుడై, భక్తుల కష్టాలు,బాధలు దూరం చేస్తూ, కోరుకున్నవారికి కొంగు బంగారంగా నిలిచి, ప్రసన్నవదనుడై, కొండంత అండగా వెన్నంటే నిలిచి భక్తులను కాపాడుతున్న శ్రీ శనైశ్చర స్వామి కి ప్రత్యేక పూజలు అలంకారాలు జరపబడతాయి.. ఈ అమావాస్య రోజు శనిదేవుని సేవించిన, పితృదేవతల అనుగ్రాన్ని ప్రసాదించి.. కష్టాలను దూరం చేసి ముక్తిని ప్రసాదిస్తాడు.. కావున భక్తులెల్లరు స్వామి సేవలో పాల్గొని తరించగలరని మనవి%

# తాండూర్ నిరుద్యోగులకు సువర్ణ అవకాశం

**-ఈనెల 29న జరిగే మెగా జాబ్ మేళాను**

**-సద్వినియోగం చేసుకోవాలి**

**వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప**



**బషీరాబాద్ మే 25 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశం గా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈ జీ ఎం ఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. ఇట్టి జాబ్ మేళా నిర్వహించిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప అన్నారు

# విత్తనాలు అందుబాటులో ఉంచాం

**జిల్లా వ్యవసాయ అధికారి వినయ్**



**మెదక్ ( ప్రజాజ్యోతి), 25 మే :** జిల్లాలో రైతులకు జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలపై జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మెదక్ జిల్లాకు 15 వేల క్వింటాల జనుము , 30, వేల క్వింటాల జీలుగు విత్తనాలకు సరఫరాకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం మెదక్ జిల్లాకు 15 వందల క్వింటాల జనుము, 05 వేల క్వింటాల జీలుగు విత్తనాలు ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉంచామన్నారు. వరి నాట్లు ఎక్కడైతే ముందు జరుగుతాయో ఆ మండలాల్లో ప్రాథమిక సహకార సంఘాలు, రైతు ఆగ్రోస్ కేంద్రాల వద్ద పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మిగతా మండలాలకు నాలుగు రోజుల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. నేలకు, పంటకు మేలు చేసే పచ్చిరొట్ట ఎరువును తయారు చేసేందుకు ప్రభుత్వం జీలుగ విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందజేస్తూ వస్తున్నది. పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు ఉన్న రైతుకు మాత్రం 50 శాతం వరకు సబ్సిడీపై అందుతుందన్నారు. రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంచే దిశగా పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

# లక్ష గృహాలు - లక్ష్మీ నిలయాలు







**ముఖ్యఅతిథిగా పాల్గొన్న దామర్చేడ్ శ్రీ శ్రీ శంకరయ్య గురు స్వామి**

**కొడంగల్ మే 25 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆదివారం కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీ మహాదేవుని ఆలయంలో లక్ష గృహాలు - లక్ష్మీ నిలయాలు అనే కార్యక్రమం పూజ్యా పాదులు దామర్చేడ్ శ్రీ శ్రీ శంకరయ్య గురు స్వామి ఆధ్వర్యంలో 108 మంది ముత్తయిదువలతో కుంకుమార్చన మరియు లక్ష్మీ అష్టోత్తరం, లలిత సహస్రనామాల పారాయణం నిర్వహించారు. అంతకుముందు శ్రీ మహాదేవుని ఆలయంలో ఆలయ అర్చకులు గడ్డం రాచయ్యా గడ్డం శేఖర్ అయ్యా లతో పూజపాధులు దామర్చేడ్ శ్రీశ్రీ శంకరయ్య గురు స్వామి వారలచే శివలింగానికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా రుద్రాభిషేకం నిర్వహించారు . అనంతరం 108 మంది ముత్తైదు వాల కు లక్ష్మీ అమ్మవారి విగ్రహాలు అందజేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సనాతన ధర్మంలో మహిళలు వారి పాత్ర పై చెబుతూ ఒక్కో యుగంలో యువ ధర్మాన్ని అనుసరించి అమ్మవారు ఒక్కో రూపంలో జన్మించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ గావించి ప్రజలను భక్తులను కాపాడారని ఆడదంటే అబల కాదని శక్తి స్వరూపిణి అని అమ్మతనం ఆడతనం అంటే ఏమిటో అనేక సందర్భాలలో ఆ జగన్మాత అప్పుడే ఆ ఇల్లు లక్ష్మీ నిలయంగా మారుతుందని తెలిపారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో ధార్మిక సత్సంగ సభ్యులు, పుర ప్రముఖులు, భక్తులు, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ కలయిక ఇరవై ఐదు ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు



**కొల్చారం ( ప్రజాజ్యోతి):** చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి చేష్టలు, కల్మషం లేని స్నేహం ఇరవై ఐదు ఏళ్ల ఎడబాటు తరువాత ఒక్కటైంది. పదో తరగతిలో విడిపోయిన బాల్య మిత్రుల అపూర్వ కలయికకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదిక అయింది. మండల కేంద్రం కొల్చారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం చదువుకున్న చోటే హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల కిందట విడిపోయి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒక చోటకు చేరుకొని చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకుని కుటుంబ పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని, ఆనాటి అనుభూతులు మర్చిపోలేనివని పలువురు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఉపాధ్యాయులు జగదీష్ చంద్ర, సంగమేశ్వర్, రాంచంద్రశర్మ, ప్రకాశం, మహేందర్, నాగరాజు గౌడ్,రమేష్ కుమార్,అటెండర్ లక్ష్మమ్మ లను శాలువా లతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు లక్ష్మీనారాయణ, వాసుదేవరావు, అనిల్, పోచయ్య, నర్సింలు, గజిని, రమేష్, పోచయ్య, విద్యాసాగర్, చందర్, నవనీత, అనిత, విమోచన, విజయ్ కుమార్, యాదగిరి, మంజుల, రియాజ్, మహబూబ్, సునీత, శేఖర్, భాస్కర్, శ్రవణ్, వెంకటేశం నర్సింలు, శ్రీనివాస్,దన్ రాజ్,రాజు, శేఖర్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మనూర్ మండలంలోని బోరంచ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "బోరంచ నా పుట్టిన గ్రామం. నా విద్యాభ్యాసం ఇక్కడి నుంచే ప్రారంభమైంది," అని గుర్తు చేశారు. అంబేద్కర్ గారు అణగారిన వర్గాల సమస్యలను బాగా అర్థం చేసుకున్నవారని, అందుకే వారికి హక్కులు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రిజర్వేషన్ల ద్వారా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. యువత అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని విద్య, ఉపాధిలో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మహిళలు డిగ్రీ పూర్తి అయ్యే వరకు వివాహం చేయకూడదని తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్, రిటైర్డ్ టీచర్ అనంతయ్య, న్యాయవాది సంగన్న, మాక్సుద్, దుర్గప్రసాద్, గుండె రావు పాటిల్, మారుతి, దీపక్ రెడ్డి, అఖిలేష్ రెడ్డి, మల్లప్ప, దిలీప్ రెడ్డి, శ్రీకాంత్, ఆనంద్, జై భీమ్ ఆర్మీ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.





## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష

**గద్వాల మే 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గ్రామపాలన అధికారుల రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు.నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు మొత్తం 81 అభ్యర్థుల్లో 77 మంది హాజరై,4మంది గైర్హాజరుకాగా, పరీక్ష 95.06% హాజరు శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో తహసిల్దార్ మల్లికార్జున్,పరీక్ష నిర్వాహకుడు ఇమ్మానుయేల్, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యం.



**ప్రజాజ్యోతి మే 25 (గద్వాల డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామం లో మండలం బీజేపీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో మోడీ జీ నాయకత్వంలో భారత్ శరవేగంగా దూసుకెలుతుందని పటిష్ట భద్రత గ్రామపంచాయితీలు మునిసిపల్ మండలాలు జిల్లా లు అన్ని రంగాలకు ప్రధాని మోడీ గారు భారీగా నిధులు ఇచ్చి శరవేగంగా అభివృద్ధి కి బీజం పడినది అదేవిదంగా జిల్లా లో పాలమూరు ఎంపీ బీజేపీ జాతీయ ఉపా అధ్యక్షురాలు డీకే అరుణమ్మ నాయకత్వం లో స్థానిక ఎన్నిక లలో భారీవిజయం తథ్యం అని అన్నారు సమావేశం అనంతరం ప్రధాని మోడీజీ నిర్వహిస్తున్న మన్ కి బాత్ చూసి మేకిన్ ఇండియా స్వచ్ఛ భారత్, యోగ డ్రోన్ ప్ర పేపర్ రీసైకిల్ తదితర విషయాలు గురించి తెలుసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమం లో రెడ్డెప్ప రంగస్వామి శివప్రసాద్ ప్రభాకర్ రెడ్డి శ్రీను లక్ష్మణ్ గౌడ్ బలరాముడు, వసంత్ తాటికుంట నర్సింహా లక్ష్మణ్ లోకరాజ్ విజయ్ గౌడ్ నాగరాజు భాస్కర్ గౌడ్ డబ్బా రామన్ గౌడ్ లద్దు రాముడు శివ కుమార్ వీరేష్ గౌడ్ ఆనంద్ గౌడ అరవింద్ నాగరాజు గౌడ్ అభినందన్ గౌడ్ రామకృష్ణ భాగ్యమ్మ కవిత తదితరులు పాలుగోన్నారు.



# నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం మండలంలో వరి,పత్తి,సాగుకే రైతుల మొగ్గు

హలాలు కదులుతుండగా.. మరో వైపు విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేస్తూ రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు.సీజన్కు అవసరమైన విత్తనాలు,రసాయన వెరువులు అందుబాటులో ఉంచటంతో పాటు అవస రమైన ఏర్పాట్లు చేస్తున్నారు.రైతన్నలు పుట్టె డు ఆశలతో ఖరీఫ్ తొలి అడుగు వేస్తున్నారు.గద్వాల మండలంలో అత్యధికంగా పత్తి,వరి,ఖరీఫ్కు సన్నద్ధం,నేల తడిసాకే విత్తుకోవాలి.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు చూసి విత్త నాలు వేసుకోవద్దు.వర్షాకాలం ప్రారంభా నికి ఇంకా సమయం ఉంది.క్రమం తప్పకుండా కురిసి భూమి కొంతలోతు వరకు తడిసాకే విత్తుకోవాలి.తేలికపాటి వర్షాలకు వేసినట్ల యితే ఎండ వేడిమికి నేల పొడిబారి విత్తనాలు చెడిపోయే అవకాశం ఉంది.అందుకు అనుగుణంగా ఎరువులు,విత్తనాల కోసం ప్రభుత్వానికే నివేదిక అందజేశాం.ప్రస్తుతం వానకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని డీలర్ల వద్ద విధిగా రసీదు పొందాలి.

**నేటి నుంచి రోహిణి కార్తె..**

సాధారణంగా రైతులు రోహిణి కార్తెలో సాగు ప్రారంభిస్తారు.ఈ కార్తెలో విత్తనాలు వేస్తే నుంచి దిగుబడి వస్తుందని నమ్మకం.నేటి నుంచి రోహిణి కార్తె మొదలు కానుండడంతో రైతులు దుక్కులు దున్ని విత్తనాలు వేసే పనిలో నిమగ్నులు కానున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో దుక్కులు దున్ని, విత్తనాలు వేయడం ప్రారంభించారు.మూసీ పరీవాహక ప్రాంతంలోని రైతులు భూములు సాగు చేయడం,దమ్ము వేయడం వంటి పనులు చేసుకుంటున్నారు.గద్వాల మండలం. వరిసాగు చేసే ప్రధాన ప్రాంతంగా ఎంతో ప్రధాన్యత ఉంది. బీరెల్లి, లత్తిపురం, గుర్రం గడ్డ, కొత్తపల్లి, జమ్మి చెడు, వీరాపురం, అనంతపురం, కాకులరం, తదితర గ్రామాల్లో వరి,పత్తి, పంట అత్యధిక విస్తీర్ణంలో సాగవుతుంది.తర్వాత స్థానంలో వరిసాగుపై రైతన్నలు మొగ్గుచూపుతారు.ఈ సారి పత్తి సాగు విస్తీర్ణంలో గణీనయంగా పెరిగే



అవకాశముందని వ్యవసాయాధి కారులు చెబుతున్నారు.వీటితో పాటు కూరగాయలు పప్పు,ధాన్యాలు కొంత విస్తీర్ణంలో వేస్తారు.ఈ సారి ముందుగానే వర్షాలు కురుస్తుండడంలో,గత సీజన్లో ప్రధాన పంటల సాగు లాభసాటిగా ఉండటం తదితర కారణాలతో ఈ ఏడాది పత్తి, మిర్చి,కంది పంటల సాగు పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.పల్లెల్లో రైతులు హుషారుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావడంతో,మరో రెండు, మూడుసార్లు భారీ వర్షాలు కురిస్తేనే విత్తనాలు వేసుకోవాలని,భూమిలో వేడి తగ్గే వరకు ఆగాలని రైతులకు వ్యవసాయధికారులు సూచిస్తున్నారు.

**జిల్లా వ్యవసాయ అధికారి:**

జిల్లాలో ప్రధాన పంటలు వరి,పత్తి, మిర్చి, మొక్కజొన్న, కంది,శనగ, మొదలగు పంటలకు రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు సంబంధిత డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయి.జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ సీఐ,మరియు మండల వ్యవసాయ అధికారుల ద్వారా రెండు బృందాలుగా జిల్లాలో పరాయివేక్షణ ఉంటుందని అన్నారు.


**మండల వ్యవసాయ అధికారి:**

గద్వాల మండలంలో అత్యధికంగా సాగు చేసే ఇది వరి,పత్తి,మిరుప,ప్రధానంగా పండిస్తారు.రైతులకు కావలసిన జీలిగా విత్తనాలు మండలంలో 100 క్వింటాల వరకు అందుబాటులో ఉన్నాయి.

# బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**వనపర్తి ప్రతినిధి, మే 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బాలల పరిరక్షణ కోసం భౌతికంగా మానసికంగా సామాజికంగా భావోద్వేగంగా రక్షించడం కోసం బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సతీమణి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బండి అపర్ణతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, సభ్యురాలు బండి అపర్ణ మాట్లాడుతూ 2005 సంవత్సరంలో బాల కార్మికుల నిషేధం నియంత్రణ చట్టం 1986 లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం 2012 బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. పిల్లలకు ఆరోగ్యంగా సురక్షితమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్యా జ్ఞానం అందించడం బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పిల్లల శ్రేయస్సు సమాజం యొక్క శ్రేయస్సనీ, ముఖ్యంగా బాలలను రక్షించడంతో బాటు గౌరవించాలని, వాటిని కాపాడే అధికారాలు కమిషన్ కు ఉంటాయని అని తెలిపారు. అంతేకాక వనపర్తి జిల్లాల్లో బాలలకు అందుతున్న విద్య గురించి సీతా దయాకర్ రెడ్డి తోటి సభ్యురాలు బండి అపర్ణతో అడిగితెలుసు కున్నారు. ఫోక్సో చట్టం అమలు తీరు, బాధితులకు అందుతున్న పరిహారం వంటి విషయాలను ఆమె సభ్యురాలు అపర్ణతో ఏకాంతంగా రెండు గంటల పాటు జరిగిన ముఖాముఖి చర్చలో





చర్చించుకున్నారు. బాలల పరిరక్షణ తెలంగాణ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎక్కడ కూడా బాలలు వెట్టిచాకిరికి గురికాకుండా బాల్య వివాహాలకు, మానసిక రుగ్మతలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బాలల పరిరక్షణ అందరు బాధ్యత అనే సంకల్పంతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు బాలల హక్కులను కాలరాస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో బాలల పరిరక్షణ కమిటీ కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి తో పాటు రాష్ట్ర సభ్యురాలు బండి అపర్ణ, జిల్లా ఎస్పి రావుల గిరిధర్ ఉన్నారు.

# విజన్ 2047 తో మహబూబ్ నగర్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 25:** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు 220.94 కోట్లు విజన్ 2047తో మహబూబ్ నగర్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మన మహబూబ్ నగర్ చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయం అని అన్నారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం పట్టుబట్టి ముఖ్యమంత్రి ని ఒప్పించి, మహబూబ్ నగర్ ను కార్పొరేషన్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని మహబూబ్ నగర్ అభివృద్ధి కి నాకు ఆయుధం దొరికినట్లే అని తెలిపారు.విజన్ 2047 లక్ష్యం తో నిర్దిష్టమైన ప్రణాళిక లతో మహబూబ్ నగర్ అభివృద్ధి చేయుటకు నిపుణులతో కన్సల్టెంట్ లతో సర్వేయర్ లతో ఆలోచన చేస్తున్నామని మహబూబ్ నగర్ లో ఉన్న కీలకమైన సమస్యలను గుర్తించడం జరిగిందని నెక్స్ట్ లెవల్ కు మహబూబ్ నగర్ ను తీసుకుపోవడానికి అన్నివిధాలా సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.నగరంలో ఉన్న ట్రాఫిక్ ప్రధాన సమస్య గా ఉందని,నగరంలో ట్రాఫిక్ ఇబ్బడి ముబ్బడిగా పెరగడంతో సమస్యలు అధికంగా ఉన్నాయని ఆయన అన్నారు.ఈ నగరానికి అదనంగా ఇంకో బైపాస్ రోడ్డు అవసరం ఉందని కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీకి వివరించామని వారు సానుకూలంగా స్పందించారని వచ్చే ఆర్థిక సంవత్సరంలో మనకు బైపాస్ రోడ్డు మంజూరు అవుతుంది అని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కార్పొరేషన్ పరిధి లోని నీటి సరఫరా అభివృద్ధి కోసం 220.94 కోట్ల రూపాయలను విడుదల మంజూరు అయ్యాయి అని ఆయన తెలిపారు. మనకు ఎలాంటి వనరులు లేవు మనకు ఉన్న ఏకైక వనరులు మానవ వనరులు మాత్రమేనని, కావున మనకు ఉన్న వనరులను మనం సరిగ్గా ఉపయోగించుకొంటే అభివృద్ధి సాధించవచ్చు అని ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని




చెప్పారు. భవిష్యత్తు లో బూత్పూర్ జడ్చర్ల మహబూబ్ నగర్ తో కలిసిన ట్రైసిటీ అద్భుత మహా నగరంగా మారుతుంది అని ఆయన తెలిపారు. ఇప్పుడు మహబూబ్ నగర్ జనాభా మూడు లక్షలు ఉందని 2047 వరకు 5 లక్షల వరకు జనాభా పెరుగుదల ఉండవచ్చు అని, అందుకే అప్పటి అవసరాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ చేపట్టుతున్నట్లు ఆయన చెప్పారు.ఎవరూ కలలో ఊహించని విధంగా ప్రాజెక్ట్ లు మన మహబూబ్ నగర్ కు వస్తున్నాయని అందులో భాగంగా ఐఐఐటి కళాశాల ఒకటి అని ఆయన చెప్పారు. 269 కోట్ల అమృత్ పథకం గత ప్రభుత్వం హయాంలో మూలన పడి పోయిందని తిరిగి దానిని కదిలించి అమృత్ పథకాన్ని తెప్పించామని ఆయన గుర్తు చేశారు.గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 80 కోట్ల రూపాయల తో తాగునీటి సమస్య పరిష్కారానికి కోయిల్ సాగర్ నుంచి నీటిని తెప్పించి తాగునీటి కష్టాలు తీర్చడం జరిగిందని, 2047 నాటికి ప్రజలకు ఉన్న అవసరాలకు అనుగుణంగా నీటి అవసరాలు తీర్చడానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.మయూరి ఇకో పార్క్ అభివృద్ధి చేస్తామని, త్వరలో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సిజె బెనహర్ టంకర కృష్ణయ్య యాదవ్. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి లో శివాలయ నిర్మాత మృతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే25:** శివాలయ నిర్మాణం,ఆలయ స్థలం కొనుగోలు లో ప్రధాన పాత్ర పోషించిన విస్లావత్ దార్యానాయక్ (60) మృతి చెందారు .కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో 8 గుంటల విలువైన భూమిని 2003-04లో కొనుగోలు చేశారు. కొందరు భూమి దాతలు ఆలయ నిర్మాణం కోసం ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ ఆలయ నిర్మాణం కోసం కుష్ఠ వ్యాధి గ్రస్తుడు, దివ్యాంగుడైన ఆయన బొంబాయి వంటి నగరాల్లో వీధుల్లో భిక్షాటన చేసి, శివాలయం నిర్మాణం కోసం తన సొంత మూడు ఎకరాల పొలం విక్రయించి ఆలయం కోసం ఖర్చు చేశాడు. ఈ ఆలయానికి గ్రామస్తుల సహకారంతో ఎండోమెంట్ నిధుల నుండి పది లక్షల రూపాయలు మరియు గ్రామస్తులు పలువురు కలిసి కొన్ని నిధులను సేకరించి ఆలయ నిర్మాణమునకు తన వంతు పాత్రను పోషించారు ఈ ఆలయ నిర్మాణం 2014 పూర్తి చేసి నేటికీ ఆలయంలో నిత్య పూజలు చేయిస్తూ గత కొంతకాలం నుండి అనా రోగ్యానికి గురై మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## దళితుడిపై తీవ్రంగా దాడి చేసి హింసించిన రాజోలి ఎస్సై జగదీష్‌ను సస్పెండ్ చేయాలి.

**ప్రజాజ్యోతి మే 25.(గద్వాల డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం చిన్న ధన్వాడ గ్రామానికి చెందిన నిరుపేద దళిత మూగ రాజశేఖర్ ను ఈ నెల 23వ తారీఖున రాజోలి పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగదీష్ పిలిపించి పోలీస్ స్టేషన్లో అందరూ చూస్తుండగానే కులం పేరుతో దూషించి బూతులు తిడుతూ అకారణంగా బూటు కాళ్లతో తన్ని, చెంపపై కొట్టి తీవ్రంగా హింసించి 35వ సర్వే నెంబర్లకు పోతే చంపేస్తానని బెదిరించాడు. మూగ రాజశేఖర్ ని తీవ్ర భయ భ్రాంతులకు గురి చేసి హింసించాడు, చాలా మంది పేద ప్రజలపై దాడులు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నా ఎస్ఐ జగదీష్ ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆయన మీద కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో జిల్లా ఎస్పీ స్పందించి రాజోలు ఎస్ఐ పై తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్%�d% మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ యువ నాయకులు బల్గేర ప్రతాప్ పుట్ట ప్రసాద్. కోర్నెల్ అశోక్ బాధితుడు మూగ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారి పరీక్షలు

**మహబూబ్ నగర్ మే 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని చైతన్య హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, హాజరు వివరాలు తెలుసుకున్నారు. గ్రామ పాలన అధికారి పరీక్షకు 152 మంది కి గాను 140 మంది అభ్యర్థులు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అర్.డి. ఓ నవీన్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మహమ్మద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## విధుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ కండక్టర్




**నాగర్ కర్నూల్ మే 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట బస్సు కండక్టర్ మధ్యాహ్నం మూడున్నర గంటలకు అచ్చంపేట నుంచి మహబూబ్నగర్ వెళ్లే బస్సు కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న లేడీ కండక్టర్, బస్టాండులో టీ తాగుతూ లేడీ కండక్టర్లు ఒకరి టీంబులు మరొకరు మార్చుకోవడం ద్వారా ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులకు ఎదుర్కొన్న సంఘటన ఆదివారం అచ్చంపేట ఆర్టీసీ బస్సు TS06 UD 0854 సంఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులు పూర్తి వివరాల మేరకు ఇలా అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మహబూబ్నగర్ వెళ్లే క్రమంలో కండక్టర్ నిర్లక్ష్య వైఖరి వల్ల తోటి కండక్టర్తో బస్టాండ్లో టీ తాగుతూ టీంబులు మార్చుకున్న నేపథ్యంలో బస్ డిపో నుండి ప్రయాణికులతో వెళ్లి నా ఆర్టీసీ బస్సు కిలోమీటర్ మేరకు ప్రయాణించిన తర్వాత లేడీ కండక్టర్ టికెట్లు ఇచ్చే క్రమంలో మహబూబ్నగర్ అనగా టింబు లో టికెట్లు రాకపోవడం ద్వారా మార్పిడి జరిగిందని గ్రహించిన లేడీ కండక్టర్ మార్గం మధ్యలో బస్సు ఆపి, బైక్ లో లిస్టు ద్వారా టీంబు కొరకు బస్టాండ్ వెళ్లగా.. ఆ కండక్టర్ ఇంతకీ రాకపోవడం ద్వారా ఏమి చేసేది లేక ఆర్టీసీ డ్రైవర్ అచ్చంపేట బస్టాండ్ కు తరలి వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది.. ఇదిలా ఉండగా ఆర్టీసీ కండక్టర్ బస్టాండ్ లో జాడ కనిపించకపోవడం ద్వారా ఆర్టీసీ డ్రైవర్ ప్రయాణికులకు బస్సు వెళ్లడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించడం ద్వారా ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వృత్తిపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆ కండక్టర్ పై ఆర్టీసీ డిఎం చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరారు.

## మాకు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ని కలిసిన దువాసు పల్లి గ్రామస్తులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 25:** మాకు నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కి పత్రం అందజేసిన దువాస్ పల్లి గ్రామ ప్రజలు మండల అధ్యక్షుడు,అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలంలో సాసనుల్ మరియు దువాసిపల్లి రెండు గ్రామాలు కలిసి ఒకటే గ్రామపంచాయతీ ఉండడంతో దివాసుపల్లి గ్రామ ప్రజలకు ప్రతి చిన్నదానికి సాసనుల్ కి వెళ్లాలన్న ఇబ్బంది అవుతుంది కాబట్టి మాకు దువాసిపల్లి గ్రామా పంచాయతీ ఏర్పాటు చేయడానికి అన్ని విధాలుగా అర్హత కలిగి ఉంది 300 వందల కడప 760 ఓటింగ్ ఉంది కాబట్టి గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడానికి కావలసినటువంటి స్థలం ఉన్నది కాబట్టి మీరు సీఎం,మరియు గద్వాల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మాకు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని కోరిన దువాస్ పల్లి గ్రామ ప్రజలు. అనుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్.





## ఆరు గ్యారెంటీ హామీల అమలు ఎక్కడ..?

**నాగర్ కర్నూల్ మే 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందపరచిన 6 గ్యారంటీల అమలు ఎక్కడ అని నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు ప్రశ్నించారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి గంగిశెట్టి నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నల్లమల్ల ప్రాంతానికి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి శంకుస్థాపనకు వచ్చేస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు భాజపా పార్టీ, ఆదివాసులు చెంచులు వికలాంగుల తరఫున స్వాగతం పలుకుతున్నామన్నారు. అదేవిధంగా ఎన్నికల నేపథ్యంలో 6 గ్యారంటీలు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. మహిళలకు ప్రతినెల 2500 ఎక్కడ..? షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ఒక తులం బంగారం ఎక్కడ..? మరణించిన జర్నలిస్టులకు ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇస్తామని మాట తప్పారని ఘాటుగా విమర్శించారు. అదేవిధంగా వృద్ధాప్య పెన్షన్ వికలాంగుల పెన్షన్స్ పెంచుతామని తెలంగాణ రాష్ట్ర ప్రజలను దగా చేసింది ఆరోపించారు. అదేవిధంగా ఇందిరమ్మ గృహాలలో కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకుల బంధువులకు..! ఉన్నవారికి కాకుండా కటిక దరిద్రంలో బ్రతుకులు వెళ్లదీస్తున్న నిజమైన పేదవారికి ఇంద్రమ్మ గృహాలు అమలు చేయాలని హితవు పలికారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో పథకాల రూపంలో డిక్లరేషన్ అన్ని డంబికాలేనని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ జనతా పార్టీ తరఫున మేనిఫెస్టోలో పొందపరచిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీబిజెపి మండల అధ్యక్షుడు గోలి రాజు మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

**-బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాళ్ల నిరంజన్**

**నాగర్ కర్నూల్, మే 25 ప్రజా జ్యోతి :** బాల కార్మిక వ్యవస్థను అంతము చేద్దామని బి.సి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్ అన్నారు.దేశం అభివృద్ధి చెందాలంటే నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా, నవ నిర్మాణ శక్తులుగా తయారు కావాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని బాలలకు స్వేచ్ఛగా ఉండే వాతావరణం కల్పించాలని,బాలలు బడిలో ఉండాలని పెద్దలు పనిలో ఉండాలన్నారు.ఇటుక బట్టీలలో,హెూటల్లులలో,ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీలలో బాలలచే పని చేయించుకుంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని బాలల ప్రగతి కోసం అందరు కృషి చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు చట్టాలను ఇంకా బలోపేతం చేయాలన్నారు.నేటి బాలలే రేపటి దేశ సంపద అని,స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉండటం చాలా బాధాకరమని అన్నారు.

## ఉన్నత పదవి పొందిన పోలీస్ అధికారికి ప్రజల నీరజనాలు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 25:** అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామానికి చెందిన దేవయ్య గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ,ఇటీవల అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ పదోన్నతి పొంది జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు చేతుల మీద ర్యాంక్ చిహ్నం అందుకోవడం జరిగింది.తన పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉన్నత పదవిని అధిరోహించిన సందర్భంగా గ్రామస్తులు, స్నేహితులు,తోటి సహచరులు ఘనంగా అభినందనలు తెలియజేశారు.దేవయ్య చిన్నతనం నుండే ఎన్నో కష్టాలు అనుభవించి అవమానాలు భరించి ఆస్తులు లేక పోయిన ఆకలిని జాయించి,పుస్తకాలే ఆయుధంగా ధరించి లక్ష్య సాధనతో ముందుకెళ్లి పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా బాధ్యతలు చేపట్టి తన సేవను ప్రారంభించారు. మంచితనం,మనవత్వం మార్గంగా ఎంచుకొని ఎందరో అభాగ్యులకు అండగా నిలిచి అందరి మన్ననలు పొందుతు ఆపద్భాంధవుడు అయ్యాడు.అవసరం అయినప్పుడు అడిగిన వారికీ కాదనకుండ సహాయం చేస్తూ ఎందరి జీవితాలలో వెలుగులు నింపి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడు.పట్టువదలని విక్రమార్కుడీలా పేదరికం జాయించి పట్టు సాధించి విద్య ద్వారానే విముక్తి పొందుతామని అందరు అదే దారిలో నడవాలని ఒక మార్గాన్ని సూచించాడు.విద్యనే ఆయుధంగా ఎంచుకొని ఎదిగిన దేవయ్య జీవిత కథ ప్రతి పేదవాడికి ఆదర్శంగా నిలుస్తుంది.తన బాల్యం అంత బాధకరంగా,బతుకు దెరవు కరువుగా కష్టాలు కన్నీళ్లు తప్ప,కడుపు నిండ కూడు లేక,కంటి నిండా నిద్ర లేని కటిక పేదరికమే నాకు జీవిత పాఠాలు నేర్పింది.అందుకే నేను పడ్డ కష్టాలు ఇంకొకరు పడవద్దు అంటూ ప్రతి ఒక్కరికి తన అనుభవాలు అందిస్తూ భవిష్యత్తు మార్గాలు సూచిస్తుంటాడు.కాకి డ్రెస్ పై ఉన్న మక్కువ మరో జెండ్రెషన్ కు మార్గం చేసాడు దేవయ్య.తన కుమారుడికి కూడా ఇదే శాఖ పై ఆశక్తిని పెంచి పలు సూచనలు,సలహాలు ఇస్తూ,ఉన్నతస్థాయికి చేరేలా కుమారుడికి మార్గ నిర్దేశం సూచించాడు.ఆయన కుమారుడు సైతం తండ్రిని ఆదర్శంగా తీసుకుని అదే పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్నాడు.తండ్రి, కుమారుడు ఇద్దరూ ఒకే శాఖలో పనిచేయడం గ్రామంలో గొప్ప గర్వకారణంగా నిలిచింది.కాకి డ్రెస్ యొక్క గౌరవాన్ని తన కుటుంబానికే కాకుండ ఆ గ్రామం అంతా గర్వపడేలా విద్య యొక్క విలువను వెలుగులంటించాడు. కష్టాలు శాశ్వతం కావు కష్టపడితే సాధ్యం కానిది ఏది లేదు అనే జీవిత సత్యాన్ని తన ప్రయాణం ద్వారా నిరూపించి నిజాన్ని సజీవంగా చూపించారు.విద్యతో జీవితాన్ని మలుచుకోవచ్చు అనే సందేశాన్ని ఆయన కథ యువతకు ప్రేరణగా నిలుస్తుంది. ఈ రోజుల్లో నిజాయితీగా నడిచే అధికారుల అవసరం ఎంతైనా ఉందని దేవయ్య వంటి పోలీస్ అధికారులు ప్రభుత్వ సేవల నైతికతకు ప్రతిరూపంగా నిలుస్తున్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**నాగర్ కర్నూల్ మే 25 (ప్రజా జ్యోతి ప్రతి):** ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలంలోని గట్టు తుమ్మెన్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు కానున్న 33/11 కెవి సబ్ స్టేషన్ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలోని గట్టు తుమ్మెన్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న శంకుస్థాపన పనులు, సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,విద్యుత్ శాఖల అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పలు విద్యుత్ సబ్ స్టేషన్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని 132/33 కేవీ,33/11కేవీ సబ్ స్టేషన్ పనుల ప్రారంభానికి బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో ప్రాంగణంలో శిలాఫలకాలను ఆవిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉదయం 9 గంటలకు హైదరాబాద్ లోని బేగంపేట ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 11 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామానికి చేరుకుంటారు. అక్కడే ఏర్పాటు చేసిన ప్రాంగణంలో రూ.25.00 కోట్లతో పోల్కంపల్లి లో ,రూ.1.82 కోట్లతో బొమ్మనపల్లి లో, రూ.1. 73 కోట్లతో పదరలో నిర్మించనున్న నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ల శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. రూ.2.24 కోట్లతో లింగాల మండలం భాకారంలో, రూ.2.54 కోట్ల అంచనా తో గట్టు తుమ్మెన్ గ్రామంలో, రూ.2.49 కోట్ల అంచనాతో ఉప్పునుంతల మండలం కంసాన్ పల్లి లో, రూ.2.74 కోట్ల అంచనా తో వంగూరు మండలం ఉల్పర



గ్రామంలో, రూ.1.99 కోట్ల అంచనా తో అచ్చంపేట మండలం సింగారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కె.వి సబ్ స్టేషన్ ల పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఉదయం 12 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు రంగారెడ్డి జిల్లాకు వెళ్తారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయాలని ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ, విద్యుత్తు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఉన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నాగర్ కర్నూల్ మే 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** కుల మతాలకతీతంగా ఒకే ప్రభుత్వ పాఠశాలలో నేను నువ్వు అనే భేదం లేకుండా ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన రోజులు ప్రతి ఒక్కరి జీవితంలో తీపి జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి. అందులో భాగంగా ఆదివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన 1987 -1988 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు 37 సంవత్సరాల తర్వాత చదివిన పాఠశాలలో కలుసుకొని ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించడం ఒకే ఎత్తు అయితే, ఆ రోజుల్లో చదివిన పాఠశాల గదిలో కూర్చుని ఉపాధ్యాయుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంతో గత రోజులు గుర్తుకొచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతోమంది స్నేహితులు వచ్చి పోతూ ఉంటారు కానీ పదవ తరగతి వరకు చదివిన స్నేహితుల వారి స్నేహం స్వచ్ఛమైన స్నేహమని ఆ స్నేహం చిరస్థాయిగా నిలిచిపోతుందని గుర్తు చేసుకున్నారు. అనంతపురం ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆ రోజు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులే కారణమని గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా తోటి విద్యార్థులను కలుసుకోవడం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి సహపంకి భోజనాలను చేశారు అనంతరం తోటి విద్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులైన సందర్భంగా అంబ శంకర్ ,సుధాకర్ కు శాలువాతో తోటి విద్యార్థులు సన్మానం చేశారు,ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి కారణం కరుణాకర్ రెడ్డి, ఉత్తం రెడ్డి, శైలజ, మల్లెల లత, గోవర్ధన్, చాంద్ పాషా, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చారెడ్డి, హనుమంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి ,రాములు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సాధారణ ప్రసవంలో 4.5 కిలోల శిశువు జననం

**నాగర్ కర్నూల్, మే 25 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన ఒక గర్భిణీ రెండవ ప్రసవానికి రాగా స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ బృందం ఆమెకు సాధారణ ప్రసవం చేయగా 4.5 కిలోల మగ శిశువు జన్మించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు తెలిపారు.జన్మించిన శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వారు తెలిపారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమ డాక్టర్ సుప్రియ,డాక్టర్ కవిత ల బృందం ఏప్రిల్ నెలలో 423 సాధారణ,సిజేరియన్ కాన్పులను చేసినట్లు తెలిపారు.మే నెలలో నేటి వరకు 300 ప్రసవాలు జరిగాయని,గర్భవతులకు ప్రసవాలు చేయడమే కాక,కుటుంబ నియంత్రణ సేవలు,ఇతర గర్భకోశ వ్యాధుల అన్ని రకాల ఆరోగ్య ,వైద్యసేవలు అందిస్తున్నారని అభినందించారు.సోమవారం నుండి శనివారం వరకు ప్రత్యేకంగా గర్భవతులకు ఉదయం 9 గంటల నుండి 2వరకు ఓపి సేవలు అందుతున్నాయని,వారంలో 24 గంటల పాటు ప్రసవాలు ఆసుపత్రికి వచ్చిన గర్భవతులకు సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపునులు డాక్టర్ డి.ఝాన్సీ,డాక్టర్ శ్రావణి,డాక్టర్ శిరీష,డాక్టర్ శృతి, డాక్టర్.ఐమాన్,డాక్టర్ మహమ్మద్ భాను,నర్సింగ్ అధికారులు సువేద,రేణుక,పద్మావతి,పుష్పలత, పద్మ,కవిత,సిబ్బంది పాల్గొన్నారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే స్వేరోస్ లక్ష్యం

**తెలంగాణ ఖ్యాతిని చరిత్రలో నిలిపిన దినమే విక్టరీ డే....**

**బహుజన బిడ్డల భవితకు బంగారు బాటలు వేసిన ఘనత ఆర్ఎస్పీదే..**

**కల్వకుర్తి మండలంలో ఘనంగా స్వేరోస్ విక్టరీ డే**

**కల్వకుర్తి, మే 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత స్వేరోలదని సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్ ,నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండమీది కృష్ణ ,రెడ్డపాకుల శివ శంకర్ లు పేర్కొన్నారు. ఆదివారం స్వేరోస్ నాగర్కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కల్వకుర్తి డివిజన్లో విక్టరీ డే దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. మండలంలోని రఘుపతి పేట రామగిరి గుట్టపై స్వేరో చిన్నారులు స్వేరో జెండాతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేసి అవకాశం ఇస్తే ఆకాశం హద్దుగా దూసుకుపోదామని, భయం వీడి చిన్న పిల్లలు గుట్ట పైకి ఎక్కి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను సైతం అధిరోహిస్తామని ప్రపంచానికి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వేరో నాయకులు మాట్లాడుతూ స్వేరోస్ అంటేనే అసాధ్యాలను సుసాధ్యాలు చేయగల సత్తా ఉన్న హీరోలని వారు పేర్కొన్నారు. 2014 మే 25న మలావత్ పూర్ణ, సాధనాల ఆనంద్ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన దినమని వారు పేర్కొన్నారు. అవకాశం ఇస్తే ఆకాశమే హద్దుగా దూసుకుపోతామని ప్రపంచానికి చెప్పిన ఘనత మలావత్ పూర్ణ ది అనీ అన్నారు. స్వేరో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల కార్యదర్శిగా ఎన్నో విజయాలను సాధించారాని



పేర్కొంటూ లక్షలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దని అన్నారు. అక్షరం ఆర్థికం ఆరోగ్యం లక్ష్యంగా స్వేరోస్ ఇంటర్నేషనల్ పనిచేస్తుందని పేర్కొన్నారు. జ్ఞాన సమాజ నిర్మాణానికి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొంటూ ఆర్ఎస్పి అడుగుజాడల్లో నడిచేందుకు స్వేరోస్ ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ధైర్యంగా గుట్ట పై కి ఎక్కిన స్వేరో చిన్నారులకు, ఇటీవల విడుదలైన పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఇతర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండమీది కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివ శంకర్,జాయింట్ సెక్రెటరీ ధర్మరాజు, మబ్బు రాము, ఆర్గనైజేషన్ సెక్రటరీ శేఖర్ మద్దెల బండ, సోషల్ మీడియా సంపత్ కుమార్, మూర్తి సాగర్, తెల్కపల్లి టౌన్ అధ్యక్షులు పరమేశ్వర్, ఉపాధ్యక్షులు బల్మూరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు




## ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారి పరీక్ష

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, మే 25 ప్రజా జ్యోతి :** జిల్లా కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో గ్రామ పాలన అధికారి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని,ఈ పరీక్షకు 119 పరీక్ష రాయాల్సి ఉండగా 112 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.




## విద్యార్థి అనురాగ్ రెడ్డిని అభినందించిన జిల్లా ఎస్పీ

**నాగర్ కర్నూల్, మే 25 ప్రజా జ్యోతి:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఐటీ కోర్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విక్రమ్ కుమారుడు అనురాగ్ రెడ్డి సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 80 వ, ర్యాంకు,తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర 2 వ,ర్యాంకు సాధించడంతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అభినందించారు.ఏప్రిల్ 5న, జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఫలితాలు గురువారం వచ్చాయి.ఈ పలితాలలో మానవపాడు మండలం అమరవాయి గ్రామానికి చెందిన తోటకూర అనురాగ్ రెడ్డి అనే విద్యార్థికి 6 వ,తరగతి ప్రవేశ పరీక్షలో 300 మార్కులకు గాను 290 మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 80 వ,ర్యాంకు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర 2 వ ర్యాంకు సాధించాడు. విద్యార్థి తండ్రి విక్రమ్ పోలీస్ కానిస్టేబుల్ గా జిల్లా పోలీస్ కార్యాలయంలో కంప్యూటర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు,తల్లి భాగ్యలక్ష్మి గృహిణి.జాతీయ స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని జిల్లా %శ్రా% శ్రీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గారు ప్రశంసించి,ఇంకా మంచి ర్యాంకులు సాధించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని జిల్లా ఎస్పీ గారు ప్రశంసించారూ.

